జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 25 జూలై 2026 | సంపుటి : 17 | సంచిక :01 | పేజీలు : 8 | వెల : 1/- | RNI NO.APTEL/2010/36516

శ్రీ పరాభవ నామ సంవత్సరం, ఆషాఢ మాసం, గ్రీష్మ ఋతువు, దక్షిణాయణం విశేషం: తొలి ఏకాదశి, తొలుతేరుపు అదనధ సూర్యోదయం: 5:37 । సూర్యాస్తమయం: 6:30 చంద్రోదయం: 3:15 । చంద్రాస్తమయం: 2:35 తిథి: శుద్ధ ఏకాదశి ఉ. 11:41 వరకు, తదుపరి ద్వాదశి నక్షత్రం: అనురాధ ఉ. 5:54 వరకు, తదుపరి జ్యేష్ఠ యోగం: బ్రహ్మం రా. 11:04 వరకు, తదుపరి ఇంద్రం కరణం: భద్ర ఉ. 11:41 వరకు, తదుపరి బవ రా. 12:40 వరకు, తదుపరి బాలువ

Published from RANGAREDDY, WARANGAL, KAMMAM, NALAGONDA | http://www.prajajyothinews.com | Mail: prajajyothidaily@gmail.com

## వన్ వార్డ్ ఎవ్రీ డే శేరిలింగంపల్లి వార్డులో

# పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్



సైబరాబాద్ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్,జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్‌తో కలిసి శేరిలింగంపల్లి జోన్‌లోని సెరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని సెరిలింగంపల్లి వార్డును సందర్శించి పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డోయెన్స్ టౌన్‌షిప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమావేశమై వార్డు పరిధిలోని పౌర సమస్యలను తెలుసుకొని, మున్సిపల్ సేవల అమలును సమీక్షించారు.

## తెలంగాణ స్కూల్ బ్రేక్ ఫాస్ట్ ప్రోగ్రాంకు ఫార్మా దిగ్గజాల సిఎస్ఆర్ సహకారం






# ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉండాలి



ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ ముందుండాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరికీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలో గల వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపి రెడ్డి నగర్, పాపారాయుడు నగర్, దీనబంధు కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, ఆర్పి కాలనీ, వెంకటేశ్వర నగర్, రామకృష్ణ నగర్ కాలనీలోని బిఎల్ఓ/బిఎల్ఏలు, వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షుడు మందుల శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ బీఎల్ఏలు అందరూ ముందుండాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు.

# ఎమ్మెల్యేల్లో అంతర్మథనం



**అధికార పార్టీ ఎమ్మెల్యేల్లో అంతర్గతంగా రగులుతున్న అసంతృప్తి**

**నియోజకవర్గాల్లో అభివృద్ధి పనులకు డబ్బులు రాకపోవడంతో అంతర్మథనం**

**చాలాచోట్ల రూ.పదుల కోట్లలో కాంట్రాక్టు పనుల బిల్లులు పెండింగ్**

**పనులు ఆపేస్తున్న కాంట్రాక్టర్లు.. డబ్బుల్లేవంటున్న ప్రభుత్వ పెద్దలు**

హైదరాబాద్: నియోజకవర్గాల అభివృద్ధి నిధుల విషయంలో అధికార కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో అంతర్గతంగా తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. పార్టీ అధికారంలో ఉన్నందున తమ నియోజకవర్గాలకు ఎడాపెడా నిధులు తెచ్చుకుని అభివృద్ధి చేయడం ద్వారా ప్రజల మనసులు గెలుచుకోవాలనుకున్న తమ ఆశలు అడియాసలుగానే మిగిలిపోతున్నాయంటూ పలువురు మథన పడుతున్నారు. తాము ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో పలు అభివృద్ధి పనులకు సంబంధించిన నిధులు పదుల కోట్లలో గత రెండున్నరేళ్లుగా పెండింగ్‌లోనే ఉండిపోవడం వారిలో అసంతృప్తిని రాజేస్తోంది. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ రోడ్లు, స్కూల్, అంగన్‌వాడీ బిల్డింగులు, నీటి సరఫరా పనులు, పైప్‌లైన్లు, మోటార్లు, బోర్ల ఏర్పాటు తదితర మౌలిక సదుపాయాల కోసం డబ్బులు సకాలంలో రాకపోవడంతో పనులు ఆగిపోతున్నాయని, సగం పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లు బిల్లులు రాకపోవడంతో చేతులెత్తేస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వాపోతున్నారు. పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.10 కోట్లు ఇచ్చారని, ఆ తర్వాత 9 నెలల కిందట నియోజకవర్గానికి రూ.5 కోట్లు అంటూ ఉత్తర్వులు జారీ చేసినా ఇప్పటివరకు నిధులు విడుదల కాలేదని చెబుతున్నారు. గతంలో చేసిన పనులకు సంబంధించి కాంట్రాక్టర్లు తమ చుట్టూ తిరుగుతున్నారని, నిధుల కోసం ప్రభుత్వం వద్దకు వెళితే డబ్బుల్లేవనే సమాధానం వస్తోందని, ప్రభుత్వ పెద్దలను ఈ విషయమై పలుమార్లు కలిసినా ప్రయోజనం లేకుండా పోతోందని వివరిస్తున్నారు. ఇదిలావుండగా.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని వివరించేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ప్రజాభవన్‌లో సమావేశాలు నిర్వహించినప్పుడు, పాత హామీలకు నిధుల కోసమే ఇంకా వేచి చూడాల్సిన పరిస్థితి ఉందని, ఇలాంటి సమయంలో నియోజకవర్గాల్లో ఎలాంటి కొత్త హామీలు ఇవ్వొద్దంటూ డిప్యూటీ సీఎం భట్టి స్పష్టం చేసినట్లు ఈ సమావేశాలకు హాజరైన పలువురు ఎమ్మెల్యేలు వాపోతున్నారు. ఏం చేయాలో పాలుపోవడం లేదని అంటున్నారు.

# పెండింగ్ ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలి

**ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్**

**ఏబీవీపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శంషాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం**

**రాజేంద్రనగర్, జూలై 24 (ప్రజా జ్యోతి)** పెండింగ్ ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఏబీవీపీ శంషాబాద్ విభాగ్ కన్వీనర్ కోటి ప్రదీప్ డిమాండ్ చేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లో పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సంబంధించిన సుమారు రూ.11,000 కోట్ల స్కాలర్షిప్స్, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు పెండింగ్‌లో ఉండటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. విద్యార్థుల హక్కులను కాలరాస్తూ ప్రభుత్వం వారి భవిష్యత్తుతో చెలగాటం ఆడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది విద్యార్థులకు నాణ్యమైన విద్య, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే ఆశయంతోనని, కానీ ప్రభుత్వాలు మారినా విద్యార్థుల సమస్యలు మాత్రం అలాగే కొనసాగుతున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఉచిత పథకాల కంటే విద్యార్థుల విద్యకు ప్రాధాన్యతనిస్తూ పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్‌లు ప్రభుత్వం ఇచ్చే భిక్ష కాదు... అవి విద్యార్థుల రాజ్యాంగబద్ధమైన హక్కులని స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి బకాయిలను విడుదల చేయకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలను మరింత ఉద్ధృతం



చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తూ రాజకీయ స్వార్థాల కోసం వారి జీవితాలతో చెలగాటం ఆడితే ఏబీవీపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.

ఈ కార్యక్రమంలో శంషాబాద్ కన్వీనర్ పవన్ కళ్యాణ్, కార్యవర్గ సభ్యులు భారత్, మహానగర్ కార్యవర్గ సభ్యులు సంజయ్, భారత్, వేణు, పవన్, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరిపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఉండాలి

**రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్**

**లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో జగన్నాథ రథయాత్ర, అన్నదాన కార్యక్రమం**

**ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు**

**రాజేంద్రనగర్, జూలై 24 (ప్రజా జ్యోతి)** ప్రజలందరిపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఉండాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ నియోజకవర్గం మైలార్దేవుపల్లి డివిజన్ లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీలో జగన్నాథ రథయాత్ర, అన్నదాన కార్యక్రమం ఈ



మహోత్సవానికి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొని ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ సాక్షాత్తు ఆ పూరీ జగన్నాథ స్వామి రథయాత్రలో పాల్గొన్నడం అదృష్టం దక్కడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. నియోజకవర్గ ప్రజలందరిపై ఆ జగన్నాథుని కృపాకటాక్షాలు ఎల్లప్పుడూ ఉండాలని, ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో వర్ధిల్లాలని స్వామివారిని మనసారా ప్రార్థించాను అన్నారు. కాలనీవాసులు అందరూ కలిసికట్టుగా ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. ఇది ప్రజల్లో ఐకమత్యాన్ని శాంతిని పెంపొందిస్తుందిని పేర్కొన్నారు. అలాగే ఈ ఉత్సవాలను ఇంత ఘనంగా నిర్వహించిన ఆలయ కమిటీకి, నిర్వాహకులకు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మైలార్దేవుపల్లి, కాటేదాన్ డివిజన్ల అధ్యక్షులు ధనుంజయ్, ప్రేమ్ గౌడ్,నాయకులు లక్ష్మారెడ్డి, రఘు, శేఖర్, జగదీష్, అనిల్, శివ, మధుకర్ ,ఆంజనేయులు, రాజు, ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, లక్ష్మిగూడ హౌసింగ్ బోర్డ్ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# చందానగర్ పిజెఆర్ స్టేడియం కు మహర్దశ

**ఎమ్మెల్యే గాంధీ**

**శేరిలింగంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** పిజెఆర్ స్టేడియం అభివృద్ధి కి ,మౌలిక వసతుల కల్పనకై 10 కోట్ల 67 లక్షల నిధులు మంజూరు పట్ల హర్షం వ్యక్తం చేసిన పిఎసి చైర్మన్ ఆరెక పూడి గాంధీ. పీజేఆర్ స్టేడియం అభివృద్ధి కి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి, శ్రీధర్ బాబు కి,స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ కి,సిఎంసి కమిషనర్ సృజన కి,జోనల్ కమిషన్ నారాయణ్ అమిత్ మాలెంపాటి కి,డీసీ శ్రీనివాస్ కి సహకరించిన ప్రతి ఒక్క అధికారులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేసిన పిఎసి చైర్మన్ శ్రీ ఆరెకపూడి గాంధీ. ఈ సందర్భంగా పిఎసి చైర్మన్ గాంధీ మాట్లాడుతూ... పిజెఆర్ స్టేడియం కు మహర్దశ కలిగినది అని, స్టేడియం అభివృద్ధి సుందరీకరణ పనుల కోసం 10 కోట్ల 67 లక్షల నిధులు మంజూరు కావడం చాలా సంతోషంగా ఉంది అని, ఇక్కడి పరిసర ప్రాంత ప్రజలకు ఎంతగానో దోహదపడుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ప్రతి రోజు 5000 ల మంది పైగా విజిటర్స్,క్రీడాకారులు, వాకర్స్,యోగ కోసం వస్తున్నారు అని, వారి అందరి నీ దృష్టిలో పెట్టుకొని పిజెఆర్ స్టేడియం ను అభివృద్ధి, సుందరీకరణ,మౌలిక వసతుల కల్పన కు ఈ నిధులు ఎంతగానో తోడ్పడుతాయి అని , క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక వసతులు కల్పించడం జరుగుతుంది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.ఈ పిజెఆర్ స్టేడియం లో ఎందరో శిక్షణ పొంది జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో కి ఎదిగిన గొప్ప క్రీడాకారులను అందించిన చరిత్ర గల స్టేడియం అని,తిలక్ వర్మ, మరియు పుల్లెల గోపి చాంద్ వంటి ప్రముఖ క్రీడాకారులు ఇక్కడే శిక్షణ పొంది అంతర్జాతీయ స్థాయిలో రాణించడం జరిగినది అని పిఎసి చైర్మన్ గాంధీ తెలిపారు.మంజూరైన నిధులు వివరాలు...స్టేడియం ముఖ ద్వారం నిర్మాణం కొరకు రూ. 50 లక్షలు స్విమ్మింగ్ పూల్ నిర్మాణం కొరకు రూ. 4 కోట్ల రూపాయలు అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కొరకు రూ.4 కోట్ల 67 లక్షలు

మీవాకింగ్ ట్రాక్, కర్బ్ మరియు మరమ్మతుల కొరకు రూ. 1 కోటి 50 లక్షలు,మొత్తం రూ.10 కోట్ల 67 లక్షల రూపాయల నిధులు మంజూరి అయినవి అని పిఎసి చైర్మన్



గాంధీ తెలియచేశారు. స్టేడియం అన్ని హంగులతో సకల సౌకర్యాల తో,అన్ని రకాల మౌలిక వసతులతో తీర్చిదిద్దుతామని , క్రీడాకారులకు ఏ లోటు రాకుండా అన్ని రకాల చర్యలు తీసుకుంటామని ,ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండే విధంగా ,శిక్షణ కార్యక్రమాలు నిర్వహించుకునే విధంగా పీజేఆర్ స్టేడియంను తీర్చిదిద్దుతామని, క్రీడాకారులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పిఎసి చైర్మన్ గాంధీ తెలియచేశారు.

# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతర పోరాటం

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య**

**కూకట్ పల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి) :** జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించే వరకు నిరంతరం పోరాటం కొనసాగిస్తామని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మామిడి సోమయ్య అన్నారు. కూకట్ పల్లిలోని ఏ ఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాలులో శుక్రవారం కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ నిర్వహించారు. ఆ సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి సోమయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్క జర్నలిస్టుకు అక్రిడేషన్ కార్డుతో పాటు హెల్త్ కార్డు ఇతర సంక్షేమ పథకాలు అమలు చేసేందుకు ప్రభుత్వంతో పోరాటం చేస్తామన్నారు. గత ప్రభుత్వం మాదిరిగానే రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా జర్నలిస్టులను మోసం చేసింది అన్నారు. మూడు నెలలు గడుస్తున్నప్పటికీ జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్ కార్డులు ఇవ్వలేని అసమర్థ స్థితిలో ప్రభుత్వం ఉందన్నారు.




సంఘం ఏర్పాటు నుండి నేటి వరకు నిరంతరం జర్నలిస్టుల సమస్యలపై పోరాడుతున్న ఏకైక సంఘం టిడబ్ల్యూజేఎఫ్ అన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ ఐక్యమత్యం తోనే అన్ని సాధ్యమవుతాయన్నారు. జర్నలిస్టులను విడదీయడం వల్ల వారి సమస్యల పరిష్కారంలో జాప్యం జరిగే విధంగా ఇతర సంఘాలు కుట్ర చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వంతోపాటు వారితో కుమ్మక్కైన జర్నలిస్టు సంఘాల ఎత్తులను చిత్తు చేసే విధంగా భవిష్యత్తులో వ్యూహాత్మక పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఐక్యత లోపించడం వల్ల కూకట్ పల్లి నియోజకవర్గంలోని జర్నలిస్టులు ఇప్పటికే చాలా వరకు నష్టపోయారని గుర్తు చేశారు. అనంతరం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు కట్టెల మల్లేశం కూకట్ పల్లి నియోజకవర్గ కమిటీని ప్రతిపాదించగా మహాసభ ఏకగ్రీవంగా ఆమోదించింది. అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య : అధ్యక్షులుగా ఎర్ర యాకయ్య, ప్రధాన కార్యదర్శిగా నాగుల అంజిబాబు, కోశాధికారిగా షబ్బీర్, ఉపాధ్యక్షులుగా బొమ్మ గోపి, కార్యవర్గ సభ్యులుగా నవీన్, సుజాత, నాగరాజు గౌడ్, శ్యాంసుందర్, సైదులు లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుడు, సీనియర్ జర్నలిస్ట్ విద్యా వెంకట్, టిడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు నాగరాజు గౌడ్, గ్రేటర్ హైదరాబాద్ కన్వీనర్ రవికుమార్, మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు వంగాల కొండల్ రెడ్డి, చైతన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ లో ఘనంగా మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు

**పెద్ద తుప్పరలోని వృద్ధాశ్రమంలో పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ జయమ్మ శ్రీనివాస్**



**రాజేంద్రనగర్, జూలై 24 (ప్రజా జ్యోతి)** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్ద తుప్పరలో శంషాబాద్ మండలం మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెద్ద తుప్పరలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పనులు పంపిణీ చేసి వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ ఎంపీపీ దిద్యాల జయమ్మ శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేటీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని మరియా సదన్ లో ప్రత్యేక ప్రార్థనలు చేయించడం జరిగిందన్నారు. కేటీఆర్ ముందు చూపుతో హైదరాబాద్ ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మంచెల మోహన్ రావు, ప్రధాన కార్యదర్శి గౌస్ పాషా, ఉపాధ్యక్షులు రాజశేఖర్ గౌడ్, పెద్ద తుప్పర సర్పంచ్ సుమలత రాజు యాదవ్,ప్రసాద్ గౌడ్, దిద్యాల శశాంక్,దిద్యాల గౌతమ్, కుమార్ యాదవ్, అశోక్, సునీత, రాజు, దాసు, విజయ్, చింటూ, అరవింద్, శివ, ప్రకాష్, నరేష్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# భావిభారత రథ సారతులు మీరే

**మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహా రెడ్డి**

**ప్రాథమిక పాఠశాలకు గ్యాస్ స్టవ్,సిలిండర్ అందజేసిన సర్పంచ్**

**కొత్తూర్ జులై 24 (ప్రజా జ్యోతి)** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం వారికి సహకరించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని,చదువులలో చక్కగా రాణించి బావిభారత రథ సారతులుగా నిలవాలని మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహ రెడ్డి ఆకాంక్షించారు.కొత్తూరు మండలంలోని మల్లాపూర్ ప్రాథమిక ఉన్నత



పాఠశాలలో విద్యార్థులకు మధ్యాహ్నం భోజనం కట్టెల పొయ్యి మీద వంటలు చేయడం చూసిన సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి గ్యాస్ స్టవ్, గ్యాస్ సిలిండర్ విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి మాట్లాడుతూ..కట్టెల పొయ్యితో ఇబ్బందులను గమనించి తన వంతుగా సహాయం చేశానని ఆయన తెలిపారు.గ్యాస్ పొయ్యి విరాళం ఇవ్వడంతో పాఠశాల ఉపాధ్యాయులు సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డికు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.పాఠశాలలో చదివే విద్యార్థులకు సహాయ, సహకారం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సెక్రెటరీ విక్రం రెడ్డి,నాయకులు పాపిరెడ్డి, జయేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి, సుభాష్ రెడ్డి,కమల్ రెడ్డి, అంగన్వాడీ టీచర్స్ సునీత, వెంకటేష్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా "గిఫ్ట్ ఏ స్మైల్

**మూసాపేట్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పుస్తకాల పంపిణీ**

**విద్యే గొప్ప బహుమతిగా.. విద్యార్థుల్లో చదువుపై ఆసక్తి పెంపొందించడమే లక్ష్యం**

**మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్**



**కూకట్ పల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి)** :బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న "గిఫ్ట్ ఏ స్మైల్" సేవా కార్యక్రమాలు కూకట్ పల్లి నియోజకవర్గంలో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా మూసాపేట్ డివిజన్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను పంపిణీ చేసి వారి ముఖాల్లో చిరునవ్వులు నింపారు. మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులకు పుస్తకాలను అందజేస్తూ, విద్యే జీవితాన్ని మార్చే గొప్ప ఆయుధమని, ప్రతి విద్యార్థి కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశంతో బీఆర్ఎస్ చేపట్టిన "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు ఉపయోగపడే విద్యా సామగ్రిని అందించడం ఎంతో సంతోషంగా ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు పుస్తకాలను అందుకుని ఆనందం వ్యక్తం చేశారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు తమలో చదువుపై మరింత ఆసక్తిని పెంపొందిస్తాయని, అవసరమైన సమయంలో అందించిన సహాయానికి నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో డివిజన్ మాజీ అధ్యక్షులు అంబటి శ్రీనివాస్, తూము నిఖిల్ కుమార్, అరుణ్, కృష్ణ, అర్జున్, కర్క నిఖిల్, దేవేందర్, క్రాంతి తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

"గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం ద్వారా కేటీఆర్ జన్మదినాన్ని వేడుకగా కాకుండా సేవా కార్యక్రమాలతో నిర్వహించడం పట్ల స్థానికులు అభినందనలు వ్యక్తం చేశారు. విద్యార్థులకు అవసరమైన విద్యా సామగ్రిని అందించడం ద్వారా వారి విద్యాభివృద్ధికి తోడ్పడే ప్రయత్నం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

# కుమ్మెర పాఠశాలలో బాలసభ

విద్యార్థుల సమస్యలపై సర్పంచ్ ఆరా.. మధ్యాహ్న భోజనం పరిశీలన



**చేవెళ్ల, జూలై 24 (ప్రజా జ్యోతి):** విద్యార్థులు కష్టపడి చదివి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కుమ్మెర గ్రామ సర్పంచ్ సీహెచ్ అనురాధ అశోక్, ఉపసర్పంచ్ జూలూరి పాండు గౌడ్ సూచించారు. శుక్రవారం కుమ్మెర గ్రామపంచాయతీ పరిధిలోని మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో నిర్వహించిన బాలసభలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించి పాఠశాలలో ఉన్న సౌకర్యాలు, విద్యా పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న సమస్యల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులు తెలిపిన సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత, పరిశుభ్రత, మెనూ అమలును తనిఖీ చేసి విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి టి. కరుణాకర్, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు పి. అన్నపూర్ణ, ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో షాబాద్ మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతం.

ఎస్ఎఫ్ఐ షాబాద్ మండల్ కమిటీ సభ్యుడు రాము యాదవ్




**షాబాద్ జూలై 24 (ప్రజాజ్యోతి )** ఈరోజు షాబాద్ మండలం కేంద్రంలోని షాబాద్ మోడల్ స్కూల్ కాలేజ్ , ప్రభుత్వ పాఠశాల విద్యాసంస్థల బంద్ విజయవంతంగా చేయడం జరిగింది.ఎస్ఎఫ్ఐ షాబాద్ మండల కేంద్రంలోని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులపై పారదర్శకంగా విచారణ జరిపించాలి. నీట్ పేపర్ లీక్ అవ్వడం వల్ల చనిపోయిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని.ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి, ఎన్ టి ఏ రద్దు చేయాలి. వి బి ఎస్ ఏ బిల్లు వెనక్కి తీసుకోవాలి కేంద్రంలో మరియు రాష్ట్రంలో విద్యార్థుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో షాబాద్ ఎస్ఎఫ్ఐ నాయకులు శివ శంకర్ యాదవ్, సిద్ధి, తేజ, అనిల్ యాదవ్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

అడిషనల్ కలెక్టర్ కె. కిరణ్మయి

కేజీబీవీపీ పాఠశాల, ప్రభుత్వ వైద్యశాల, మున్సిపల్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు





**చేవెళ్ల, జూలై 24 (ప్రజా జ్యోతి):** ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్) ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రంగారెడ్డి జిల్లా అడిషనల్ కలెక్టర్ కె. కిరణ్మయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం చేవెళ్లలోని పలు ప్రభుత్వ కార్యాలయాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. చేవెళ్ల లో కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించారు. వంటగది స్టోర్ రూమ్ పరిశీలించి పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఆమె వైద్య సేవలు, రోగులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని పరిశీలించి చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ కార్యకలాపాలు, రికార్డులను తనిఖీ చేశారు. తదుపరి మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమం అమలుపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఓటర్ల నుంచి గణన పత్రాలను సకాలంలో స్వీకరించి, వాటి డిజిటలైజేషన్‌ను 100 శాతం పూర్తి చేయాలని బూత్ లెవల్ అధికారులకు (బీఎల్‌వోలు) సూచించారు. నిర్దేశిత గడువులో ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తిచేసి, ఎలాంటి నిర్లక్ష్యానికి తావు ఇవ్వొద్దని స్పష్టం చేశారు. ఈ తనిఖీల్లో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఉద్యమకారుల గుర్తింపు ప్రక్రియ చేపట్టాలి

తెలంగాణ ఉద్యమకారుల ఫోరం నేత యాలాల మహేశ్వర్‌రెడ్డి

జూలై 27న జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ప్రెస్‌మీట్లు



**చేవెళ్ల, జూలై 24 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన వేలాది మంది ఉద్యమకారుల త్యాగాలను గుర్తించి, వారి గుర్తింపు ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ప్రారంభించాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా చైర్మన్, చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి యాలాల మహేశ్వర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ కారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక నిధులు కేటాయించడంతో పాటు వారి కుటుంబాలకు సంక్షేమ పథకాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 27వ తేదీ (సోమవారం) జిల్లా, నియోజకవర్గ, మండల కేంద్రాల్లో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ప్రెస్‌మీట్లు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఉద్యమ కారులందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని యాలాల మహేశ్వర్‌రెడ్డి స్పష్టం చేశారు.

# సోమాలియా చిన్నారికి కేర్ హాస్పిటల్స్‌లో పునర్జన్మ



**హైదరాబాద్, జూలై 24 (ప్రజా జ్యోతి):** సోమాలియాకు చెందిన 9 నెలల చిన్నారి మాస్టర్ షఫీ మహమ్మద్ హుస్సేన్‌కు ప్రాణాపాయ స్థితికి చేరిన హైడ్రోసెఫాలస్, అరుదైన కొరాయిడ్ ప్లెక్సస్ గ్లియోన్యూరల్ ట్యూమర్‌కు కేర్ హాస్పిటల్స్ వైద్యులు ఒకే శస్త్రచికిత్సలో రెండు క్లిష్ట న్యూరోసర్జరీలు విజయవంతంగా నిర్వహించినట్లు కేర్ హాస్పిటల్స్ హైటెక్ సిటీ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ డాక్టర్ ప్రమోద్ గుప్తా శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సీనియర్ కన్సల్టెంట్ న్యూరోసర్జన్ డాక్టర్ లక్ష్మీనాథ్ శివరాజు నేతృత్వంలోని బృందం ముందుగా వీపీ షంట్ అమర్చి మెదడుపై ఒత్తిడిని తగ్గించి, అనంతరం కణితిని పూర్తిగా తొలగించినట్లు తెలిపారు. బయాప్సీ పరీక్షలో కన్సల్టెంట్ పాథాలజిస్ట్ డాక్టర్ విజయ అరుదైన పీడియాట్రిక్ గ్లియోన్యూరల్ ట్యూమర్‌గా నిర్ధారించారని తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం చిన్నారి ఆరోగ్యం మెరుగుపడి మూడు రోజుల్లో డిశ్చార్జ్ అయ్యాడని తెలిపారు. శిశువుల్లో అసాధారణ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.

# గిఫ్ట్ సిటీలో కొత్త కార్యాలయం ప్రారంభించిన యాక్సిస్ ట్రస్టీ




**హైదరాబాద్, జూలై 24 (ప్రజా జ్యోతి) :** భారత్‌లోని ప్రముఖ ట్రస్టీ, ఫిడ్యూషరీ సేవల సంస్థ యాక్సిస్ ట్రస్టీ సర్వీసెస్ లిమిటెడ్(ఏటీఎస్ఎల్) గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీలో కొత్త కార్యాలయాన్ని ఐఎఫ్ఎస్సీఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రదీప్ రామకృష్ణ చేతులమీదుగా ప్రారంభించినట్లు ఏటీఎస్ఎల్ చైర్మన్ బిపిన్ సరాఫ్, ఎండీ, సీఈఓ రాహుల్ చౌదరి లు శుక్రవారం నగరంలో విడుదల చేసిన ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యాలయాన్ని గిఫ్ట్ సిటీలోని ఆర్థిక సంస్థలు, ఫండ్ మేనేజర్లు, పెట్టుబడిదారులకు ట్రస్టీ, ఏజెన్సీ, ఫిడ్యూషరీ సేవలను మరింత సమర్థవంతంగా అందించడంతో పాటు, క్రాస్-బోర్డర్ ఫైనాన్షియల్ స్ట్రక్చర్లు, ఏఐఎఫ్ లు, సెక్యూరిటీ ట్రస్టీ, ఎస్క్రో సేవలకు మద్దతు అందించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జరిగిన రౌండ్‌టేబుల్ సమావేశంలో ప్రదీప్ రామకృష్ణన్ ముఖ్యోపన్యాసం చేయగా, గిఫ్ట్ సిటీ వృద్ధికి ఈ విస్తరణ కీలకమని వారు పేర్కొన్నారు.

# లో వోల్టేజ్ సమస్య.. ట్రాన్స్ఫార్మర్ ఏర్పాటు

చొరవ తీసుకున్న వార్డు సభ్యులు వంగ సంజీవ రెడ్డి



**యాచారం, జులై 24 (ప్రజాజ్యోతి):** కొత్తపల్లిలో రెండవ వార్డ్ లో కొన్నేళ్లుగా లో వోల్టేజి సమస్యతో ప్రజలు ఇబ్బందులు పడుతుండగా సమస్య పరిష్కారానికి రెండవ వార్డు సభ్యులు వంగ సంజీవరెడ్డి చొరవ తీసుకున్నారు. రూ.41 వేలతో 15 కేవీ నూతన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయించారు. లో- వోల్టేజ్ సమస్యతో ఇండ్లలోని విద్యుత్ గృహోపకరణాలు పాడవుతున్నాయని, ఈ సమస్య మళ్లీ మళ్లీ తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. దూరంగా ఉన్న స్తంభాలు విరిగిపోయే పరిస్థితిలో ఉన్నందున స్తంభాలను మార్చాలని విద్యుత్ అధికారుల దృష్టికి తెచ్చామని అన్నారు. లో వోల్టేజ్ సమస్య లేకుండా కృషి చేసినందుకు వార్డు ప్రజలు సంజీవరెడ్డికి, పాలకవర్గానికి, విద్యుత్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు.

# విద్యాసంస్థల బంద్ సక్సెస్..!

ఎన్‌టీఏ రద్దు చేయాలి

ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ వామపక్ష విద్యార్థి సంఘాల డిమాండ్



**చేవెళ్ల, జూలై 24 (ప్రజా జ్యోతి):** నీట్ పేపర్ లీక్, ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన దాడులను నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో శుక్రవారం చేవెళ్ల మండల కేంద్రంలో విద్యాసంస్థల బంద్ విజయవంతమైంది. ప్రభుత్వ జూనియర్ కళాశాల, ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ పాఠశాలల్లో బంద్ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన ఘటనపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీక్ కారణంగా ప్రాణాలు కోల్పోయిన విద్యార్థుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని కోరారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలని, విబిఎస్ఏ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ చేవెళ్ల డివిజన్ కార్యదర్శి బేగరి అరుణ్‌కుమార్, డివిజన్ అధ్యక్షుడు ఎర్రవల్లి శ్రీనివాస్, ఎన్ఎస్‌యూఐ చేవెళ్ల ఇన్‌చార్జి ఎండీ సమీరుద్దీన్, నియోజకవర్గ కార్యదర్శి బి. శాంసన్, పీడీఎస్‌యూ నాయకుడు న్యాలట అశోక్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మాల చందు, డివిజన్ ఉపాధ్యక్షుడు మణి గౌడ్, మండల అధ్యక్షుడు ఎండీ ఇర్ఫాన్, అలాగే కార్తీక్, శీను, ఆకాష్, నవీన్‌కుమార్, బన్నీ, జావీద్, శివ, అల్తాఫ్, ముజేహిద్, కహాయం, చరణ్, ప్రశాంత్, రాకేష్, అశోక్, ప్రకేష్, విష్ణు, లోకేష్, సాయిరాం, నందీశ్వర్ తదితర విద్యార్థి నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొత్తూరులో బిఆర్ఎస్ యువనేత చంద్ర కాంత్ జన్మదిన వేడుకలు.

కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ.



**కొత్తూర్ జులై 24 (ప్రజా జ్యోతి)** కొత్తూరు పట్టణానికి చెందిన బిఆర్ఎస్ యువనేత చంద్రకాంత్ జన్మదిన వేడుకలను కొత్తూరు పట్టణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మె సత్యనారాయణ హాజరై కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో బి ఆర్ ఎస్ మాజీ మండల అధ్యక్షుడు మెండే కృష్ణ యాదవ్, మాజీ సర్పంచ్ సత్తయ్య, నాయకులు చిర్ర మధుసూదన్ రావు, కళ్లెం నరసింహారెడ్డి, లక్ష్మణ్ నాయక్, కడల శ్రీశైలం, దేశాల భీమయ్య, బి.రాజు దేశాల జైపాల్, సున్నాల గణేష్, దండు తిరుపతి, పంపుల నర్సింహగౌడ్, దన్నాడ జంగయ్య యాదవ్, దయ్యాల శ్రీనివాస్, గూడూరు శ్రీనివాస్, జామకాయల కృష్ణ, అంబటి కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలి

ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు ప్రణయ్

ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా రాజేంద్రనగర్ లో బంద్ విజయవంతం

రాజేంద్రనగర్ మండలంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ, బంద్

**రాజేంద్రనగర్, జూలై 24 (ప్రజా జ్యోతి)** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చెయ్యాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ డిమాండ్ చేశారు.



శుక్రవారం దేశవ్యాప్తంగా జరిగిన బంద్ లో భాగంగా ఎస్ఎఫ్ఐ రాజేంద్రనగర్ మండల కమిటీ ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేటు స్కూళ్లు, కళాశాలల విద్యార్థులతో ర్యాలి,దర్నా. ఈ కార్యక్రమానికి ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ప్రణయ్ కుమార్ రాజేంద్రనగర్ మండల కార్యదర్శి శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ కేంద్ర, ప్రభుత్వాశీ కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ నేటి పేపరు లీకేజ్ చేసి లక్షల విద్యార్థుల జీవితాల ఆటలాడుతూ పేపర్ లీకేజ్ కు పాల్పడడం దుర్మార్గమైన చర్య వెంటనే అతని మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని అన్నారు. మేధావులు విద్యార్థులు అనేక ప్రజా సంఘాలు, కాక్రోచ్ పార్టీ ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తూ పోరాటం చేస్తుంటే వారి పైన అమానుషంగా నిర్దక్షణంగా లాటి చార్జీ మరియు ఫైరింగ్ చేస్తూ విద్యార్థులు అని కూడా చూడకుండా అందులో అనేకమంది ఆడపిల్లలు విద్యార్థులు పైన దుర్మార్గంగా దాడులు చేసి గాయపరిచారని అన్నారు. విద్యార్థులకు చావుకు కారణమైనటువంటి బిజెపి ప్రభుత్వం ఏమాత్రం స్పందించక పోవడం చాలా దారుణం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఏఫ్ఐ రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు తనిష్క్ యాదవ్, కోశాధికారి సంజయ్, రేవాన్, నాగనీ అభినవ్, శాంసన్, మహేష్, వినయ్, విష్ణు తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లంగా ఉండాలి

బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి

యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు



**కొత్తూర్ జులై 24 (ప్రజా జ్యోతి)** కేటీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో చల్లంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి అన్నారు. శుక్రవారం యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు పెంటనోళ్ల యాదగిరి, మాజీ సర్పంచ్ అజయ్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..కేటీఆర్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని లక్ష్మీ నరసింహ స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని వారు ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గోపీనాయక్,రవి నాయక్, రాము నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# రికార్డులు దాచేస్తే నిజాలు దాగుతాయా.

**ఉత్తర్వులు బేఖాతరు.. రికార్డులు అప్పగించని మాజీ ఆర్‌పీ**

**అధికారుల నిర్లక్ష్యంతో ఆగని అక్రమాలు.. చర్యలకు వెనుకంజ ఎందుకు.....?**

**శామీర్‌పేట్,జూలై 24,(ప్రజాజ్యోతి)** రాజీనామా చేసినా, పదవి నుంచి తొలగించినా సరే ప్రభుత్వ అధికారిగా రికార్డులను మాత్రం ఉన్నతాధికారులకు అప్పగించేది లేదంటూ మాజీ ఆర్‌పీ భీష్మించుకూర్చోవడం స్థానికంగా తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. మేడ్చల్ జిల్లా పరిధిలోని కేశవరం గ్రామానికి చెందిన మహిళా స్వయం సహాయక సంఘాల ఆర్‌పీ టి. మంగ అక్రమాలపై గతంలో పలు దినపత్రికలలో వరుస కథనాలు ప్రచురించిన విషయం విదితమే. వీటికి స్పందించిన ఉన్నతాధికారులు విచారణ చేపట్టి, ఆర్‌పీపై చర్యలు తీసుకున్నప్పటికీ, కథ మాత్రం ముగిసిపోలేదు.

**రద్దయినా ఐడీ.. అనాధికారిక నిర్వహణ:**

రాజీనామా చేసిన వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఆర్‌పీగా కొనసాగడం, ఆమె ఐడీని రద్దు చేసినా సరే స్థానికంగా కొందరి అధికారుల అంతర్గత సహకారంతో మహిళా సంఘాల నిర్వహణ, ఆర్థిక లావాదేవీలు సాగించడంపై గతంలో ప్రజావాణిలో 25 మంది మహిళలు, కౌన్సిలర్లు అదనపు కలెక్టర్‌కు ఆధారాలతో ఫిర్యాదు చేశారు. దీంతో డీఆర్‌డీఓ (మెప్మా) జిల్లా అధికారి సాంభశివరావును విచారణకు ఆదేశించారు. తదనంతరం సదరు ఆర్‌పీని బాధ్యతల నుంచి తొలగించారు.

**చేతులు మారని రికార్డులు.. నిమ్మకు నీరెత్తిన అధికారులు:**

పదవి నుంచి తొలగించి ఇన్ని రోజులవుతున్నా, మెప్మా మహిళా సంఘాలకు సంబంధించిన కీలక రికార్డులు, పుస్తకాలు, బ్యాంకు ఖాతాల వివరాలను సదరు మాజీ ఆర్‌పీ ఇప్పటివరకు అధికారులకు అప్పగించకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. రికార్డులు సమర్పిస్తే తమ అవినీతి, అక్రమాలు, నిధుల గోల్‌మాల్ ఎక్కడ బయటపడతాయోనన్న భయంతోనే వాటిని దాచిపెడుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నిబంధనల ప్రకారం రికార్డులను స్వాధీనం చేసుకోవాల్సిన అధికారులు మాత్రం ఏమీ పట్టనట్లు వ్యవహరిస్తుండడం వెనుక ఏముందనే కోణంలో బాధితులు ప్రశ్నిస్తున్నారు.

**వెంటనే స్వాధీనం చేసుకోండి:**

మాజీ ఆర్‌పీ వద్ద ఉన్న మెప్మా రికార్డులను, పుస్తకాలను తక్షణమే స్వాధీనం చేసుకుని, అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, బాధితులకు న్యాయం చేయాలని స్థానిక మహిళా సంఘాల ప్రతినిధులు, కౌన్సిలర్లు డిమాండ్ చేస్తున్నారు. కలెక్టర్, అదనపు కలెక్టర్లు స్పందించి ఈ రికార్డుల గుట్టు తేల్చాలని కోరుతున్నారు.

# ఇన్స్పై బ్రాండ్ హైదరాబాద్ వారి సౌజన్యం తో సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలకు నర్సరీ మొక్కలు, పండ్ల మొక్కల పంపిణీ

**షాబాద్ జూలై 24(ప్రజాజ్యోతి )** విద్యార్థుల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడంతో పాటు పాఠశాల ఆవరణలను హరితవనాలుగా తీర్చిదిద్దే లక్ష్యంతో సత్యసాయి జూఅన్నపూర్ణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎంపీపీ ఎస్ నాగర్‌గూడ, ఎంపీపీ ఎస్ షాబాద్ (హెచ్‌డబ్ల్యూ) జడ్పీహెచ్‌ఎస్ హై త బాద్ పాఠశాలలకు నర్సరీ మొక్కలు మరియు వివిధ రకాల పండ్ల మొక్కలను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి లక్ష్మణ్ జిహెచ్ఎంసి వసంత ఐతాబాద్ ప్రధానోపాధ్యాయురాలు ఎంపీపీ ఎస్ నాగర్‌గూడ ప్రధానోపాధ్యాయులు కృష్ణయ్య షాబాద్ (హెచ్‌డబ్ల్యూ) ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ అలాగే బాలుర ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె బాల్ రాజ్ మరియు ధనుంజయ్ సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ ఆపరేషన్స్ మేనేజర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఈఓ లక్ష్మణ్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించేందుకు సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. విద్యార్థులు మొక్కలను నాటి, వాటిని సంరక్షిస్తూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని సూచించారు. అన్నపూర్ణ ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యతో పాటు పచ్చదనం, పోషకాహారం, ఆరోగ్యకరమైన జీవన విధానాలపై విద్యార్థుల్లో అవగాహన పెంపొందించే కార్యక్రమాలను భవిష్యత్తులో కూడా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,



విద్యార్థులు పాల్గొని మొక్కలను నాటడంతో పాటు వాటి సంరక్షణకు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించినందుకు సత్యసాయి అన్నపూర్ణ ట్రస్ట్ కు ఎంఈఓ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

# అజీజ్‌నగర్ చౌరస్తాలో ఆకస్మిక డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు

**10 మంది మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టివేత కేసులు నమోదు**

**ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు : చేవెళ్ల ట్రాఫిక్ సీఐ బుడిగం సతీష్**

**మొయినాబాద్ :జూలై 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అజీజ్‌నగర్ చౌరస్తా లో గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో చేవెళ్ల ట్రాఫిక్ పోలీసులు ఆకస్మికంగా డ్రంక్ అండ్ డ్రైవ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడం, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకోవడం లక్ష్యంగా



ఈ తనిఖీలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు.
ఈ తనిఖీల్లో మొత్తం 10 మంది వాహనదారులకు బ్రెత్ అనలైజర్ పరీక్షల్లో పాజిటివ్ వచ్చినట్లు గుర్తించారు. దీంతో వారిపై సంబంధిత నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని, అలాంటి వారిపై ఎలాంటి ఉపేక్ష ఉండదని హెచ్చరించారు.
చేవెళ్ల ట్రాఫిక్ సీఐ బుడిగం సతీష్ ఆధ్వర్యంలో ఎస్ఐలు ప్రభాకర్, రాజు, ఏఎస్ఐ శివరాణి, సిబ్బంది జమిందార్ సురేందర్, నర్సింలు, కానిస్టేబుళ్లు రవి, జంగయ్య, మతిన్, శ్రీనివాస్ తనిఖీల్లో పాల్గొన్నారు.
ఈ సందర్భంగా సీఐ బుడిగం సతీష్ మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ప్రజల ప్రాణ భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఇలాంటి ప్రత్యేక తనిఖీలు జిల్లాలోని ప్రధాన రహదారులపై తరచూ కొనసాగుతాయని తెలిపారు. వాహనదారులు బాధ్యతాయుతంగా వ్యవహరించి సురక్షిత ప్రయాణానికి సహకరించాలని చేవెళ్ల ట్రాఫిక్ సిఐ సతీష్ కోరారు,

# రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేసిన షాబాద్ మండల బీజేపీ నాయకులు, కార్యకర్తలు

షాబాద్ జూలై 24(ప్రజాజ్యోతి ) షాబాద్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మలను దహనం చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ మండల అధ్యక్షులు మద్దూరి మానయ్య నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు మద్దూరి మానయ్య మాట్లాడుతూ, దేశం మరియు రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన అంశాలపై బీజేపీ తన అభిప్రాయాన్ని ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యక్తం చేస్తోందన్నారు. ప్రజల్లో అపోహలు, తప్పుడు ప్రచారాలు వ్యాపించకుండా ప్రతి బీజేపీ కార్యకర్త సోషల్ మీడియా వేదికలను సమర్థవంతంగా వినియోగిస్తూ పార్టీ సిద్ధాంతాలు, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు మరియు వాస్తవ సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలని పిలుపునిచ్చారు.
అదేవిధంగా ప్రతి కార్యకర్త తమ గ్రామాలు, కాలనీలు, వాట్సాప్ గ్రూపులు, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా పార్టీ భావజాలాన్ని విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాము, కిరణ్, కూతురు మహేందర్, రాజీవ్ రెడ్డి, గూడెపు రమేష్, లింగాల మహేందర్, సందీప్ కుమార్ గౌడ్, రవీందర్ గౌడ్, దదే మహేష్, నరేష్, కృష్ణచారి, నర్సింహా, క్యామా నారాయణ, శేఖర్, వినయ్, వివేక్, నర్సిములు, నరేష్ గౌడ్, నవీన్ గౌడ్, విష్ణు, మాధవ్ చారి, గోవర్ధన్, రవి, అశోక్, రాకేష్, మల్లేష్, విజయ్, వినయ్‌తో




పాటు షాబాద్ మండలంలోని వివిధ గ్రామాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవ్రీ డే శేరిలింగంపల్లి వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్**

**శేరిలింగంపల్లి,జూలై 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్,జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్‌తో కలిసి శేరిలింగంపల్లి జోన్‌లోని సెరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని సెరిలింగంపల్లి వార్డును సందర్శించి పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డోయెన్స్ టౌన్‌షిప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమావేశమై వార్డు పరిధిలోని పౌర సమస్యలను తెలుసుకొని, మున్సిపల్ సేవల అమలును సమీక్షించారు.ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ, నాలాలు,చెరువుల పునరుద్ధరణ,సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాలు,చెట్ల కొమ్మల తొలగింపు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్,ట్రాఫిక్ నిర్వహణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు,అక్రమ నిర్మాణాలపై చర్యలు, దోమల నివారణ చర్యలు మరియు మార్కెట్ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.గుర్తించిన అన్ని సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని,శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనుల అమలును నిరంతరం పర్యవేక్షించి,చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు కంప్లయన్స్ నివేదికలు సమర్పించాలని సూచించారు.వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలో మౌలిక



సదుపాయాలను సమీక్షించడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం,ప్రజలకు మరింత మెరుగైన మున్సిపల్ సేవలను అందించడం లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, యూబీడీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ఉచిత టైలరింగ్ శిక్షణతో మహిళలకు స్వయం ఉపాధి అవకాశం

**ఎస్‌బీఐ ఆర్‌సెటీఐ చిల్కూర్ ఆధ్వర్యంలో జూలై 27 నుంచి శిక్షణ -- జూలై 25 నుంచి దరఖాస్తుల స్వీకరణ**



**మొయినాబాద్, జూలై 24 (ప్రజా జ్యోతి)** భారతీయ స్టేట్ బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ చిల్కూర్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళల కోసం ఉచిత టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు సంస్థ సంచాలకులు మహ్మద్ అలీ ఖాన్ తెలిపారు. శిక్షణ కార్యక్రమం జూలై 27, 2026 నుంచి ప్రారంభం కానుంది. ఆసక్తి గల అభ్యర్థులు జూలై 25, 2026 నుంచి తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఈ శిక్షణ పరిగి ఎస్‌బీఐ బ్యాంకు వెనుక ఉన్న శిక్షణ కేంద్రంలో 30 రోజులపాటు నిర్వహించబడుతుంది. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాకు చెందిన 18 నుంచి 45 సంవత్సరాల మధ్య వయస్సు గల మహిళలు మాత్రమే అర్హులు. శిక్షణ పూర్తిగా ఉచితంగా అందించబడటంతో పాటు శిక్షణ కాలంలో ఉచిత హాస్టల్ వసతి, భోజన సౌకర్యం, యూనిఫాం మరియు టూల్ కిట్లు కూడా అందజేయనున్నట్లు తెలిపారు. అభ్యర్థులు ఎస్ఎస్‌సీ మెమో, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్ కాపీలు, నాలుగు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు సమర్పించాల్సి ఉంటుంది. నిరుద్యోగ మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని సంస్థ సూచించింది. మరిన్ని వివరాలకు 8500165190 నంబర్‌ను సంప్రదించాలని, అలాగే ఈ సమాచారాన్ని వాట్సాప్ గ్రూపుల ద్వారా ఇతర నిరుద్యోగ మహిళలకు చేరవేయాలని సంస్థ నిర్వాహకులు కోరారు.

# భూనిర్వాసితులకు హెచ్‌ఎండిఏ లేఅవుట్ ప్లాట్లు కేటాయింపు.

**లాటరీ విధానంలో పంపిణీ షాబాద్ తహసిల్దార్ అన్వర్.**

**పాల్గొన్న సర్పంచ్లు పోనేమోని శ్రీశైలం, గుండాల అశోక్, కుమ్మరి చెన్నయ్య**

**షాబాద్ జూలై 24 (ప్రజాజ్యోతి )** షాబాద్ గ్రామరెవెన్యూ సర్వే నెం. 311కు సంబంధించిన ల్యాండ్ పూలింగ్ ద్వారా హెచ్‌ఎండిఏకు కేటాయించిన భూమిని కోల్పోయిన రైతులకు ప్లాట్ల కేటాయింపు లాటరీ కార్యక్రమం ఈరోజు మధ్యాహ్నం 3:00 గంటలకు షాబాద్ ఎంపీడీఓ



కార్యాలయంలో నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండిఏ, అధికారులు, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామ సర్పంచ్ పోనేమోని శ్రీశైలం భూములు కోల్పోయిన రైతులు పాల్గొననున్నారు. అర్హులైన రైతులకు పారదర్శకంగా లాటరీ విధానంలో ప్లాట్లను కేటాయించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు.
ప్లాట్ల కేటాయింపు ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తామని, అర్హులైన ప్రతి రైతుకు ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల మేరకు ప్లాట్లు అందజేస్తామని అధికారులు వెల్లడించారు.
లాటరీ అనంతరం కేటాయించిన ప్లాట్ల వివరాలను రైతులకు అందజేయడంతో పాటు తదుపరి రిజిస్ట్రేషన్ ప్రక్రియపై కూడా వివరాలు తెలియజేయనున్నట్లు సమాచారం.
ఈ సందర్భంగా సంబంధిత రైతులు తప్పనిసరిగా అవసరమైన గుర్తింపు పత్రాలతో హాజరుకావాలని తహశీల్దార్ సూచించారు. ఈకార్యక్రమం ప్రశాంతంగా, ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించేందుకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు.

# మతిస్థిమితం లేని వృద్ధుడు అదృశ్యం

**ఆచూకీ తెలపాలని పోలీసుల విజ్ఞప్తి**

**చేవెళ్ల, జూలై 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల మండలం అల్లవాడ గ్రామానికి చెందిన వర్కల గండయ్య (70) అనే వృద్ధుడు ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు చేవెళ్ల పోలీసులు తెలిపారు. ఆయనకు మతిస్థిమితం సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. గండయ్య చేవెళ్ల నుంచి మొయినాబాద్ వైపు వెళ్లినట్లు సమాచారం అందింది. ఆయన ఆచూకీ కోసం పోలీసులు



గాలింపు చర్యలు చేపట్టారు. ఈ నేపథ్యంలో గండయ్య ఎక్కడైనా కనిపించినా, ఆయన గురించి ఏవైనా వివరాలు తెలిసినా వెంటనే చేవెళ్ల పోలీసులకు సమాచారం అందించాలని పోలీసులు ప్రజలను కోరారు.సమాచారం అందించాల్సిన ఫోన్ నంబర్లు: 8712568653, 8712663449.

# హబ్సిగూడ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

భారతీయ జనతా పార్టీ ఉప్పల్ నియోజకవర్గశీ హబ్సిగూడ కేంద్రంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ ఇంటి పైన రాహుల్ గాంధీ కాక్రోచ్ పార్టీ ధర్నా నిర్వహించడం కాంగ్రెస్ బుద్ధి మాలిన పని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు



అమలు చేయలేక భారత ప్రధాని భారతదేశాన్ని ఉన్నతమైన స్థానానికి తీసుకువెళ్లాలని ప్రయత్నాలు చేస్తా ఉంటే చేతగాని రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డి దేశంలో అల్లరి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు,మిమ్ములను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు కాంగ్రెస్ పార్టీని దేశ ద్రోహుల పార్టీగా దేశ ప్రజలు అభిప్రాయపడుతున్నారు బిజెపి శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను కాల్చడం జరిగింది ఈ కార్యక్రమం ఎనుముల మహేష్ ఆధ్వర్యంలో జరిగింది డాక్టర్ శిల్పా రెడ్డి మహిళా మోర్చా అధ్యక్షురాలు తాడూరి శ్రీనివాస్ రాష్ట్ర అధికార ప్రతి నేనావత్ రవి నాయక్ రాష్ట్ర ఎస్టీ మోర్చా అధ్యక్షులు లి గడ్డం సాయికిరణ్ బేక్కరి రవీందర్ రెడ్డి కాటేపల్లి రవీందర్ రెడ్డి పర్వేజ్ సింగ్ గోనె శ్రీకాంత్ నవీన్ ఫణిందర్ దత్త సాయి ఇల్లిటం నరసింహారెడ్డి నాయుడు ప్రకాష్ నవీన్ రెడ్డి సీతారాం రెడ్డి వెంకటేష్ శివ అంజయ్య. విద్యా సాగర్ విట్టల్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ పార్టీ ముందు ఉండాలి

**అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటర్ జాబితాలో నమోదు అయ్యేలా జాగ్రత్తలు తీసుకోవాలి**

**శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్**

**కూకట్ పల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి) :** ప్రజాస్వామ్య పరిరక్షణలో కాంగ్రెస్ ముందుండాలని స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమంలో పాల్గొనాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలందరికీ శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వి జగదీశ్వర్ గౌడ్ దిశా నిర్దేశం చేశారు. నియోజకవర్గ పరిధిలో గల వెంకటేశ్వర నగర్ డివిజన్ పరిధిలోని ఆస్బెస్టాస్ కాలనీ, పాపి రెడ్డి నగర్, పాపారాయుడు నగర్, దీనబంధు కాలనీ, హనుమాన్ నగర్, ప్రగతి నగర్, ఆర్పి కాలనీ, వెంకటేశ్వర నగర్, రామకృష్ణ నగర్ కాలనీలోని బిఎల్ఓ/బిఎల్ఏలు, వెంకటేశ్వర నగర్ డివిజన్ అధ్యక్షుడు మందుల శివకుమార్ ఆధ్వర్యంలో స్థానిక నాయకులతో కలిసి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పై ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జగదీశ్వర్ గౌడ్ మాట్లాడుతూ సర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసి, ప్రజాస్వామ్య పరిరక్షణలో పార్టీ బీఎల్ఏలు అందరూ ముందుండాలని, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) కార్యక్రమాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలందరూ చురుకుగా పాల్గొనాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మహిళా నాయకులు ఏకాంత్ కల్పన గౌడ్, భాష్పక యాదగిరి, శివ కుమార్, ఎల్ల రెడ్డి, విష్ణు, పట్వారీ శశిధర్, కావూరి ప్రసాద్,



పరశురాం, కృష్ణ, మన్నేపల్లి సాంబశివ రావు, ముత్యయ్య, ఆంజనేయులు, రాజు, వెంకటేష్, మెహమూద్, ఏకనాథ్, మిరాజ్, నాగేందర్, ఉదయ్, రాంచందర్ గౌడ్, రవి కుమార్, యూత్ కాంగ్రెస్ నాయకులు వసీం, ఎన్ఎస్ యుఐ అధ్యక్షులు సామ్సన్, మహిళలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల నూతన సీఐగా నరేందర్ రెడ్డి.. ఎస్సైగా కోటేశ్వరరావు బాధ్యతల స్వీకారం

బదిలీపై వెళ్తున్న భూపాల్ శ్రీధర్, సంతోష్‌రెడ్డికి పోలీసుల ఘన వీడ్కోలు



**చేవెళ్ల, జూలై 24 (ప్రజా జ్యోతి):** చేవెళ్ల పోలీస్ స్టేషన్ నూతన సీఐగా కె. నరేందర్ రెడ్డి, ఎస్సైగా కోటేశ్వరరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. నరేందర్ రెడ్డి శంషాబాద్ నుంచి, కోటేశ్వరరావు అమన్ గల్ నుంచి బదిలీపై చేవెళ్లకు వచ్చారు. ఇక్కడ సీఐగా పనిచేసిన భూపాల్ శ్రీధర్ ఫ్యూచర్ సిటీ సీసీఆర్‌బీకి, ఎస్సైగా విధులు నిర్వహించిన సంతోష్‌రెడ్డి బదిలీపై అమన్‌గల్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా నూతన సీఐ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. చేవెళ్ల పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం ఇస్తామని, చట్టవ్యతిరేక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

**సీఐ భూపాల్ శ్రీధర్ కు ఘన వీడ్కోలు**

బదిలీపై వెళ్తున్న సీఐ భూపాల్ శ్రీధర్, ఎస్సై సంతోష్‌రెడ్డికి చేవెళ్ల పోలీసు అధికారులు, సిబ్బంది, పలు పార్టీల నాయకులు ఘనంగా వీడ్కోలు పలికారు. సాలువాలతో సత్కరించి, పూలమాలలు వేసి, పూల వర్షం కురిపించారు. సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. నిత్యం ప్రజల్లో ఉంటూ శాంతి భద్రతలను పరిరక్షిస్తూ ప్రజా సమస్యల పరిష్కారంలో తనదైన శైలితో విధులు నిర్వహించిన భూపాల్ శ్రీధర్ సేవలు చిరస్మరణీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు తేజశ్రీ, వనం శిరీష, శిరీష, ఏఎస్ఐ బుగ్గయ్య, యాదయ్య, పోలీస్ సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వన్ వార్డ్ ఎవ్రీ డే శేరిలింగంపల్లి వార్డులో పౌర సమస్యలను సమీక్షించిన కమిషనర్

**సైబరాబాద్ మునిసిపల్ కమిషనర్ సృజన ఐఏఎస్**

**శేరిలింగంపల్లి,జూలై 24 (ప్రజాజ్యోతి):** సైబరాబాద్ వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కమిషనర్,జోనల్ కమిషనర్,డిప్యూటీ కమిషనర్‌తో కలిసి శేరిలింగంపల్లి జోన్‌లోని సెరిలింగంపల్లి సర్కిల్ పరిధిలోని సెరిలింగంపల్లి వార్డును సందర్శించి పౌర మౌలిక సదుపాయాలను పరిశీలించారు.ఈ పర్యటనలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిషనర్ డోయెన్స్ టౌన్‌షిప్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు,స్థానిక ప్రజలు, ప్రజాప్రతినిధులతో సమావేశమై వార్డు పరిధిలోని పౌర సమస్యలను తెలుసుకొని, మున్సిపల్ సేవల అమలును సమీక్షించారు.ప్రజలు డ్రైనేజీ వ్యవస్థ, నాలాలు,చెరువుల పునరుద్ధరణ,సీసీ రోడ్లు, పార్కుల అభివృద్ధి, వీధి దీపాలు,చెట్ల కొమ్మల తొలగింపు, వర్షపు నీటి సంరక్షణ గుంతలు రెయిన్‌వాటర్ హార్వెస్టింగ్ పిట్స్,ట్రాఫిక్ నిర్వహణ, సీసీటీవీ కెమెరాల ఏర్పాటు,అక్రమ నిర్మాణాలపై చర్యలు, దోమల నివారణ చర్యలు మరియు మార్కెట్ వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను కమిషనర్ దృష్టికి తీసుకువచ్చారు.గుర్తించిన అన్ని సమస్యలను అత్యంత ప్రాధాన్యంతో పరిష్కరించాలని,శాఖల మధ్య సమన్వయంతో పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కమిషనర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పనుల అమలును నిరంతరం పర్యవేక్షించి,చేపట్టిన చర్యలపై ఎప్పటికప్పుడు కంప్లయన్స్ నివేదికలు సమర్పించాలని సూచించారు.వన్ వార్డ్ ఎవ్రీ డే కార్యక్రమం ద్వారా ప్రజలతో నేరుగా మమేకమై వారి



సమస్యలను తెలుసుకోవడం, క్షేత్రస్థాయిలో మౌలిక సదుపాయాలను సమీక్షించడం, శాఖల మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం,ప్రజలకు మరింత మెరుగైన మున్సిపల్ సేవలను అందించడం లక్ష్యమని కమిషనర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఇంజినీరింగ్, శానిటేషన్, టౌన్ ప్లానింగ్, ఎలక్ట్రికల్, యూబీడీ మరియు ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సర్ అవగాహన ప్లెక్సీల ధ్వంసంపై నాచారం పోలీసులకు బిఆర్ఎస్ రాష్ట్ర నేత సాయిజెన్ శేఖర్ ఫిర్యాదు



**ఉప్పల్ జూలై 24 ప్రజా జ్యోతి** నాచారం, భారత ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ ) కార్యక్రమంలో భాగంగా నాచారం హెచ్ఎంటీ నగర్ డివిజన్‌లో ఓటర్లకు అవగాహన కల్పించే ఉద్దేశంతో జోనల్ కమిషనర్ అనుమతితో పలు ప్రాంతాల్లో ప్లెక్సీ బ్యానర్లు ఏర్పాటు చేసినట్లు బీఆర్ఎస్ నాయకులు సాయిజెన్ శేఖర్ తెలిపారు.అయితే, ఈ అవగాహన బ్యానర్లను కొందరు గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఆయన ఆరోపించారు. మూడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన బ్యానర్లను చింపివేయడంతో పాటు, హబ్సిగూడ చౌరస్తాలో ఏర్పాటు చేసిన 15ఐ15 అడుగుల రౌండ్ ప్లెక్సీని తొలగించి దొంగిలించారని పేర్కొన్నారు.ఈ ఘటనపై నాచారం పోలీస్ స్టేషన్‌లో సాయిజెన్ శేఖర్ ఫిర్యాదు చేశారు. బ్యానర్లను ధ్వంసం చేసి దొంగిలించిన వ్యక్తులను గుర్తించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నాచారం ప్రాంతంలోని ప్రశాంత వాతావరణాన్ని భంగం కలిగించే చర్యలను అరికట్టాలని పోలీసులను కోరారు.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం.

# ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మార్గాన్ని ఫణీంద్ర ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం

**ఉప్పల్,జూలై24,(ప్రజాజ్యోతి)):** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు జిల్లా పార్టీ సూచన మేరకు శుక్రవారం ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు మారినేని ఫణింద్ర ఆధ్వర్యం లో ఉప్పల్ గాంధీ బొమ్మ వద్ద రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది ఈ సందర్భంగా ఫణీంద్ర మాట్లాడుతూ ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోడీ ఇల్లు ముట్టడించిన కారణంగా దేశ భద్రత ప్రతిష్ట విషయంలో రాహుల్ గాంధీ చేపడుతున్న కార్యకలాపాలకు వ్యతిరేకంగా శుక్రవారం దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగిందన్నారు ఇది విద్యార్థుల ప్రయోజనాల కోసం విద్యార్థులు చేస్తున్న నిరసన కాదు ఇది పూర్తిగా సి ఐ ఏ (సి ఐ ఏ) సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ ఐ.ఎస్.ఐ ( ఐ ఎస్ ఐ )ఇంటర్ సర్వీస్ ఇంటెలిజెన్స్ డిప్ స్టేట్ ద్వారా నిధులు సమకూర్చబడి భారతదేశ అభివృద్ధిని అడ్డుకునేందుకు మోదీ మరియు బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని లక్ష్యంతో దేశంలోనే ఉన్న దేశద్రోహులచే నిర్వహించబడుతున్న చర్య అని అన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారుమహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పా రెడ్డి గారు, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి తాడూరి శ్రీనివాస్, చిలకనగర్ డివిజన్ కంటెస్టెంట్ కార్పొరేటర్ శ్రీకాంత్,బిజెపి సీనియర్ నాయకులు బలవంత చారి ప్రధాన కార్యదర్శులు తీగ విట్టల్ రావు ముదిరాజు, నామ శ్రవణ్,సీనియర్ నాయకులు నర్సిరెడ్డి,టి శ్రీనివాస్ గౌడ్ చోలేటి బ్రహ్మచారి,మహిళా మోర్చా నాయకురాలు మద్దెల పద్మ,యువమోర్చా అధ్యక్షులు ఆడెపు రమేష్,దళిత మోర్చా అధ్యక్షులు జయరాం , గిరిజన మోర్చా అధ్యక్షులు రాజు నాయక్ ఓబీసీ మర్చ ప్రధాన కార్యదర్శి అనంతు గురవయ్య మామిళ్ళ బాలరాజు, వెంకటే, నరసింహ గౌడ్,నవత,నవీన్,



మనోహర్, గుమ్మిడేల్లి శ్రీకర్, అభిరామ్, రామ్ నివాస్, రవితేజ, సుమంత్,అరుణ్, కిషన్ నాయక్,మమత,జ్యోతి, శారద,సౌజన్య, ప్రభ విజేత గణేష్ యాదవ్, శ్రీనివాస్ నాయక్, స్వామి గౌడ్, తదితరులు పాల్గొన్నారు

# బాచుపల్లిలో నూతన డ్రైనేజీ లైన్ మరియు ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు ప్రారంభించిన కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జులై 24(ప్రజా జ్యోతి )** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 273వ డివిజన్ బాచుపల్లి పరిధిలో నూతన డ్రైనేజీ లైన్‌ను ప్రారంభించడంతో పాటు, ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు లికుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీవాసులు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో నూతన డ్రైనేజీ పనులను చేపట్టినట్లు తెలిపారు. అలాగే ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, నియోజకవర్గంలోని ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ సీతారాం రెడ్డి, శంకర్, జీతయ్య, కొలన్ జనార్దన్ రెడ్డి, బాల్ రెడ్డి, జిత్తు, రాజేందర్, లచ్చి రెడ్డి, శంకర్ రెడ్డి, ఎల్లం భాయ్ సతిరెడ్డి, పరమేష్ నాయక్, జి. శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

# ఐ కిడ్జ్ ప్రీస్కూల్‌ను ప్రారంభించిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్

**శేరిలింగంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి డివిజన్ డోయెన్స్ కాలనీ, హౌస్ నెం. 313 లో గోధా గ్రూప్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐకిడ్జ్ ప్రీస్కూల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ తో కలిసి శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు.ఈ సందర్భంగా కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ... పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేసేది ప్రీస్కూల్ విద్య. ఐకిడ్జ్ వంటి ఆధునిక సౌకర్యాలతో కూడిన పాఠశాలలు శేరిలింగంపల్లి డివిజన్‌లో ఏర్పాటు కావడం హర్షణీయం.చిన్నారులకు నాణ్యమైన విద్యతో పాటు, ఆటపాటల ద్వారా విజ్ఞానాన్ని అందించే ఈ సంస్థ యాజమాన్యానికి అభినందనలు" అని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్న వయసు నుండే మంచి విద్యా వాతావరణం కల్పించాలని సూచించారు. గోధా గ్రూప్ ప్రతినిధులు మాట్లాడుతూ.. ఏ బ్రైట్ బెగిన్నింగ్ ఎండల్స్ పోసిబిలిటీస్ అనే నినాదంతో చిన్నారుల సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ సందర్భంగా నిర్వాహకులైన గోధ గ్రూప్ నరేందర్ యాదవ్, చంద్రకళ, చంద్రశేఖర్ యాదవ్,రుచిక యాదవ్, తెజెందర్ యాదవ్ ను అభినందించిన కార్పొరేటర్.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు రాజు యాదవ్,మాజీ కౌన్సిలర్ సోమదాస్, సీనియర్ నాయకులు శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, ప్రధాన కార్యదర్శి రవీందర్ గౌడ్, డోయిన్స్ కాలనీ లింగ రెడ్డి,రవి యాదవ్, రవీంద్ర చారీ,లింగంపల్లి విలేజ్ డెవలప్మెంట్ కమిటీ



ప్రెసిడెంట్ గడ్డం రవి యాదవ్, శ్రీకాంత్ దేవులపల్లి,మల్లేష్, ఐలాపూర్ మాణిక్ యాదవ్,సతీష్,లక్ష్మయ్య, కిరణ్ యాదవ్, మహేందర్ సింగ్, అజ్మత్ అజ్జు,సాయి చరణ్, సాయి నిర్వాహకుల కుటుంబ సభ్యులు హర్షిత యాదవ్,షణ్ముఖ్ యాదవ్,శ్యామ్ యాదవ్, సుబ్రహ్మణ్యం యాదవ్,నర్సింగ్ యాదవ్, నారాయణ్ దాస్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏసీవీఎస్ ఇండియా 2026 ప్రారంభం

## గుండె సంరక్షణలో అత్యాధునిక విధానాలపై చర్చ

## 26 వరకు అంతర్జాతీయ కార్డియాలజీ సదస్సు

**శేరిలింగంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** గుండె సంరక్షణలో తాజా పురోగతులపై చర్చించడానికి ప్రపంచంలోని ప్రముఖ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు ఫ్యాక్స్ ఫౌండేషన్, ఏసీవీఎస్ ఇండియా భాగస్వామ్యంతో నిర్వహించిన ఏసీవీఎస్ ఇండియా 2026' 17వ ఎడిషన్ హైదరాబాద్‌లోని ట్రైడెంట్ హోటల్‌లో ప్రారంభమైంది.ఈ సదస్సు ఈనెల 26వ తేదీ వరకు జరుగుతుంది.కాంప్లికేషన్స్ ప్రివెన్షన్ & మేనేజ్‌మెంట్ అనే ఇతివృత్తంతో జరుగుతున్న ఈ సదస్సు ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులను ఒకే వేదికపైకి తీసుకువచ్చింది. ఈ సదస్సుకు పదిహేను వందల మంది హాజరుకానున్నారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ ఫౌండేషన్ ఫౌండర్ డైరెక్టర్, అపోలో హాస్పిటల్ సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ & డైరెక్టర్,కార్డియాలజీ, క్లినికల్ రీసెర్చ్ డాక్టర్ ఏ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ఏసీవీఎస్ ఇండియా 17వ ఎడిషన్‌కు చేరుకోవడం మాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు ఒకరి నుంచి ఒకరు నేర్చుకోవడానికి ఒక వేదికగా ప్రారంభమైన ఈ ప్రయాణం శుక్రవారం కార్డియోవాస్కులర్ ఇంటర్వెన్షన్‌లో భారతదేశంలోనే అత్యంత గౌరవప్రదమైన అకడమిక్ కాన్ఫరెన్స్‌లలో ఒకటిగా రూపాంతరం చెందిందన్నారు. రోగుల సంరక్షణను నేరుగా మెరుగుపరిచే ఆచరణాత్మక విద్య అందించడమే మా లక్ష్యమన్నారు. అదే ఏసీవీఎస్ ఇండియా విజయానికి కారణమన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వైయు గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ (న్యూయార్క్) సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ సునీల్ కొడాలి, ఎన్వైయు లాంగోన్ హాస్పిటల్ (యూఎస్ఏ) చీఫ్, డివిజన్ ఆఫ్ కార్డియాలజీ డాక్టర్ రమేష్ దగ్గుబాటి, యూనివర్సిటీ హాస్పిటల్ బాన్ (జర్మనీ) సెంటర్ ఆఫ్ ఇన్నోవేటివ్ ఇంటర్వెన్షన్స్ ఇన్ కార్డియాలజీ (సిఐఐసి) హెడ్ ప్రొఫెసర్ ఎబర్హార్డ్ గ్రూబ్, యూనివర్సిటీ హార్ట్ సెంటర్ ఫ్రీబర్గ్/బాడ్ క్రోజింగెన్ (జర్మనీ) డాక్టర్ మిరోస్లావ్ ఫెరెన్స్ పాల్గొన్నారు.ఈ మూడు రోజుల కాన్ఫరెన్స్ కొరనరీ, స్ట్రక్చరల్ హార్ట్ ఇంటర్వెన్షన్లలో వచ్చే సమస్యలను నివారించే, నిర్వహించే సాంకేతికతలపై దృష్టి సారిస్తుంది. కొరనరీ ఇంటర్వెన్షన్లు, స్ట్రక్చరల్ హార్ట్ డిసీజ్, కాంప్లెక్స్ పీసీఐ, కార్డియోవాస్కులర్ ఇమేజింగ్, సమస్యల నిర్వహణ, అభివృద్ధి చెందుతున్న నూతన సాంకేతికతలలో తాజా పురోగతులను ప్రదర్శిస్తుంది. ఓపెన్-హార్ట్ సర్జరీ అవసరం లేకుండా సంక్లిష్టమైన గుండె సమస్యలకు చికిత్స చేయడానికి, రోగికి అయ్యే శారీరక గాయం, అనారోగ్య తీవ్రత, మరణాల ప్రమాదాన్ని గణనీయంగా తగ్గించడానికి ఉపయోగపడే అధునాతన మినిమల్లీ ఇన్వాసివ్ (స్వల్ప శస్త్రచికిత్స) పద్ధతులను కూడా నిపుణులు ఇక్కడ చర్చిస్తారు. ఈ సంవత్సరపు సైంటిఫిక్ ప్రోగ్రామ్, అనుభవజ్ఞులైన ఇంటర్వెన్షనిస్టులు, యువ కార్డియాలజిస్టులు ఇద్దరికీ ప్రయోజనం చేకూరేలా రూపొందించారు. ఇంటరాక్టివ్ లెర్నింగ్, నిపుణుల



ఉపన్యాసాలు, లైవ్ కేస్ ప్రదర్శనలు, ఆధారాల ఆధారిత చర్చలను ఈ కార్యక్రమం ద్వారా పాల్గొనే వారు నేర్చుకున్న విషయాలను తమ రోజువారీ వైద్య చికిత్సల్లో సులభంగా ఉపయోగించవచ్చు. ఏసీవీఎస్ ఇండియా 2026 ప్రధాన ఆకర్షణలలో 'ఇండియా టాలెంట్ సెషన్స్' ఒకటి. ఇవి యువ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్టులు సవాలుతో కూడుకున్న క్లినికల్ కేసులు, నూతన చికిత్సా విధానాలను ప్రదర్శించడానికి ఒక ప్రతిష్టాత్మక జాతీయ వేదికను అందిస్తాయి. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ సంస్థల నుంచి వచ్చిన అపారమైన స్పందన కారణంగా అత్యధిక సంఖ్యలో నాణ్యమైన కేసులు నమోదు అయ్యాయి. ఈ సెషన్లు కేవలం కేస్ ప్రెజెంటేషన్లకే పరిమితం కాకుండా సైంటిఫిక్ ఆలోచనా విధానాన్ని ప్రోత్సహించడానికి, అర్థవంతమైన చర్చలను రేకెత్తించడానికి, యువ కార్డియాలజిస్టులకు అంతర్జాతీయ ప్రసిద్ధి చెందిన నిపుణుల నుంచి విలువైన సలహాలు అందించడానికి ఉద్దేశించబడ్డాయి. నిజజీవితంలో ఎదురయ్యే సంక్లిష్టమైన వైద్య పరిస్థితులకు వినూత్న పరిష్కారాలను ఇక్కడ హాజరైన వారికి పరిచయం అవుతాయి.

# గాజులరామారం సర్కిల్ పరిధిలో శ్రీవృద్ధి ఎన్‌క్లేవ్‌లో యూజీడీ పనులకు శంకుస్థాపన



**కుత్బుల్లాపూర్ జూలై 24(ప్రజా జ్యోతి )** గాజులరామారం సర్కిల్ పరిధిలోని శ్రీవృద్ధి ఎన్‌క్లేవ్‌లో రూ.19.50 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ (యూ జీ డీ ) పనులకు మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ శంకుస్థాపన చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులకు గురైన కాలనీ వాసులకు ఈ పనుల ప్రారంభంతో వారికి చాలా మేలు చేకూరుతుందన్నారు, అదేవిధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , జిల్లా ఇన్‌చార్జి మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కృషితో ఈ పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం నిరంతరం సహాయ సహకారాలు అందిస్తుందని పేర్కొన్నారు.. అదేవిధంగా కేంద్ర ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న సర్ కార్యక్రమంలో కాలనీవాసులందరూ పాల్గొని ఏమ్యూనరేషన్ దరఖాస్తులో తమ యొక్క వివరాలను తెలిపి ఓటు హక్కును పొందాలని తెలియజేశారు.నిధుల మంజూరుకు కృషి చేసిన మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ స్థానిక కాలనీవాసులు కృతజ్ఞతలు తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజిగిరి డీసీసీ వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ మరియు కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి , ఇంద్రసేనారెడ్డి, డివిజన్ అధ్యక్షులు అంజనేయులు మరియు శ్రీవృద్ధి వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు వల్లపు వెనుకుమార్, సత్యనారాయణ, సుభాష్ రెడ్డి ప్రవీణ్, సీతారాం, రాజు, పిచ్చయ్య, వేణుగోపాల్ రెడ్డి, కుమార్, తదితరులు పాల్గొన్నారు..

# బీఓసీ జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి ప్రసాద్ రెండవసారి ఎన్నిక

## సీపీఐ నేతల అభినందనలు..

## కార్మిక హక్కుల సాధనకు మరింత కృషి చేయాలని పిలుపు

**అబ్దుల్లాపూర్‌మెట్,జూలై 24 (ప్రజాజ్యోతి)** బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ (బీఓసీ) కార్మిక సంఘం రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శిగా అబ్దుల్లాపూర్‌మెట్ మండలానికి చెందిన దాసరి ప్రసాద్ రెండోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా రావి నారాయణరెడ్డి కాలనీ ఫేజ్-3లోని భూపోరాట కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయనకు సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఆందోజు రవీంద్ర చారి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ముత్యాల యాదిరెడ్డి శాలువా కప్పి ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ కోసం బీఓసీ సంఘం నిరంతరం పోరాటాలు నిర్వహిస్తోందన్నారు. అలాంటి సంఘానికి వరుసగా రెండోసారి జిల్లా ప్రధాన కార్యదర్శిగా దాసరి ప్రసాద్ ఎన్నిక కావడం సంతోషకరమని పేర్కొన్నారు. కార్మికులందరికీ లేబర్ కార్డులు అందేలా చర్యలు తీసుకోవడంలో ఆయన ముందుంటారని, పనిస్థలాల్లో కార్మికులు ఎదుర్కొనే సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని తెలిపారు.కార్మిక ఉద్యమ అమరుల ఆశయాలను సాకారం చేసేందుకు కార్మికులంతా బీఓసీ నాయకత్వంలో ఐక్యంగా పోరాడాలని,కార్మిక వ్యతిరేక విధానాల ఉపసంహరణతో పాటు పాత కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం ఉద్యమాలను మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు.జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన దాసరి ప్రసాద్ మాట్లాడుతూ తనపై విశ్వాసం ఉంచి మరోసారి



బాధ్యతలు అప్పగించిన నాయకులు, కార్మికులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్మికుల సమస్యల పరిష్కారం, సంక్షేమం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యుడు లక్ష్మణ్, అబ్దుల్లాపూర్‌మెట్ మండల కార్యదర్శి అజ్మీరా హరి సింగ్ నాయక్, సహాయ కార్యదర్శి కేతరాజు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# "సర్" ప్రక్రియ సాఫీగా సాగేలా సహాయ కేంద్రాలు పని చేయాలి

## కాంగ్రెస్ శ్రేణులకు మందుముల రజిత పరమేశ్వర్ రెడ్డి పిలుపు



**ఉప్పల్ జూలై 24 ప్రజా జ్యోతి** సర్ ప్రక్రియ సాఫీగా, వేగవంతంగా సాగేలా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త పని చేయాలని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. రామంతపూర్ గాంధీనగర్ ఫంక్షన్ హాల్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్ సహాయ కేంద్రాన్ని ఉప్పల్ డివిజన్ మాజీ కార్పొరేటర్ మందుముల రజితపరమేశ్వర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. నిజమైన ఓటర్లకు సర్ ప్రక్రియతో ఎలాంటి నష్టం లేకుండా చూడాలని ఈ సందర్భంగా రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. బీఎల్ఓలతో సమన్వయం చేసుకుంటూ ఓటర్లకు సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రామంతపూర్ డివిజన్ అధ్యక్షులు సందీప్,లూకాస్, సతి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి, భాస్కర్,బుల్లెట్ అశోక్, అలీమ్ రత్నా రెడ్డి, రాఘవేందర్, లక్ష్మా రెడ్డి, పూసా శ్రీనివాస్, శ్రీకాంత్ రెడ్డి, భాస్కర్, లూర్ది రెడ్డి, రాజు, వినయ్, వినోద్, సంతు, రాజు, పాండు, శ్రీనివాస్, మహేష్,రాము, బాలస్వామి, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు

# పాలకుల వివక్ష పై పాత్రికేయులు పోరాటాలకు సిద్ధం కావాలి

## టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య

## ఘనంగా కూకట్ పల్లి మహాసభ

**హైదరాబాద్, జూలై 24:(ప్రజాజ్యోతి)** తెలంగాణ ఉద్యమంలో త్యాగాలకు సిద్ధపడి పోరాడిన జర్నలిస్టులు పాలకుల వివక్ష కు, నిర్లక్ష్యానికి గురవుతున్నారని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. జర్నలిస్టులకు కనీసం అక్రిడిటేషన్లు సక్రమంగా ఇవ్వలేని దుస్థితి నెలకొందని, దీనిపై రోడ్డెక్కి ఆందోళన చేయాల్సి దౌర్భాగ్యమైన పరిస్థితి రావడం బాధాకరమని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. శుక్రవారం కూకట్ పల్లిలోని ఏఎస్ రాజు నగర్ కమ్యూనిటీ హాల్ లో టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి నియోజకవర్గం మహాసభ ఘనంగా జరిగింది. ఈ మహాసభలో మామిడి సోమయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ, రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలపై టీడబ్ల్యూజేఎఫ్ రాజీలేని పోరాటం చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం సహించరానిదని, పాలకుల నిర్లక్ష్యం, వివక్షపై రాబోయే రోజుల్లో పాత్రికేయుల పోరాటం తీవ్రతరం చేయాల్సి వస్తుందని అన్నారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వం కూడా జర్నలిస్టులను చిన్న చూపు చూస్తున్నదని, జర్నలిస్టులకున్న ఏకైక సదుపాయం అయిన రైల్వే చార్జీలో 50 శాతం రాయితీని ఎత్తివేసిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన సమస్యలపై ఈనెల 27న "ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపడుతున్నామని చెప్పారు. ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఫెడరేషన్ ను మరింత బలోపేతం చేసి, రాబోయే రోజుల్లో సమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ యూనియన్ ఏ రాజకీయ పార్టీకి గానీ, ఏ ఒక్క పత్రికకు గానీ అనుబంధం కాదని, ఈ అపోహలతో జర్నలిస్టుల అయోమయంలో పడొద్దని అన్నారు. టీడబ్ల్యూజేఎఫ్ మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అధ్యక్షుడు కట్టెల మల్లేశం అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నేషనల్ కౌన్సిల్ సభ్యుడు జగదీశ్వర్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, సీనియర్ జర్నలిస్టులు విద్యా వెంకట్, ఎర్ర యాకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డమీది అశోక్, ఉపాధ్యక్షుడు కొండల్ రెడ్డి,హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్ తదితరులు




పాల్గొన్నారు. కూకట్ పల్లి కమిటీ ఎన్నిక ఈ మహాసభ సందర్భంగా టీడబ్ల్యూజేఎఫ్ కూకట్ పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నూతన కమిటీ కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎర్ర యాకయ్య, ఉపాధ్యక్షుడిగా బొమ్మ గోపి,ప్రధాన కార్యదర్శిగా అంజిబాబు,సంయుక్త కార్యదర్శి గా నాగార్జున,కోశాధికారి గా షఫీర్, కార్యవర్గ సభ్యులుగా నాగరాజు గౌడ్,సైదులు, శ్యాం సుందర్,జే. నవీన్, సుజాత, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా మహేందర్ తదితరులు ఎన్నికయ్యారు.

# ఆత్మహత్యకు పాల్పడ్డ విద్యార్థిని..

**ఇబ్రహీంపట్నం జిల్లా 24 (ప్రజాజ్యోతి):** ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో హాస్టల్ గదిలో ఉరివేసుకొని విద్యార్థిని ఆత్మహత్యకు పాల్పడడం జరిగిందని సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఖమ్మం జిల్లా బల్లేపల్లి గ్రామానికి చెందిన యమల మానస, ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రముఖ ఇంజనీరింగ్ కళాశాలలో మూడవ సంవత్సరం చదువుతుందని, శుక్రవారం సాయంత్రం సమయంలో తను ఉంటున్న ప్రైవేట్ హాస్టల్ గదిలో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడినట్లు వెల్లడించారు. ఆత్మహత్య గల కారణాలు తెలియాల్సి ఉందని, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టి పూర్తి వివరాలు వెల్లడిస్తామని సిఐ మహేందర్ రెడ్డి తెలిపారు.



# తరం మారుతుంది, స్వరం మారుతుంది మోడీ

## జాగ్రత్తగా ఉండు కేటీఆర్



**ఉప్పల్ జూలై 24 ప్రజా జ్యోతి** ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వ అణచివేతకు నిరసనగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆందోళనలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్,ఢిల్లీలో విద్యార్థులపై కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అణచివేత ధోరణి, దాష్టీకానికి వ్యతిరేకంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బిఆర్ ఎస్ వి) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద నిర్వహించిన నిరసన కార్యక్రమంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్)ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి తో కలిసి పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ డివిజన్ నాయకులు పాల్గొన్నారు ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ,తరం మారుతుంది, స్వరం మారుతుంది మోడీ.. జాగ్రత్తగా ఉండు.నేపాల్‌లో యువత తలుచుకుంటే ప్రభుత్వమే కూలిపోయింది.ఈడీ, సీబీఐలకు భయపడి సోనమ్ వాంగ్‌చుక్ దీక్షను ఒక్క మీడియా సంస్థ కూడా చూపించలేదు.కానీ విద్యార్థులు మాకు సోషల్ మీడియా ఉందని ధైర్యంగా పోరాడుతున్నారు.నువ్వు అనవసరంగా జనరేషన్ జడ్ తరంతో పెట్టుకున్నావు నరేంద్ర మోడీ కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల గొంతును అణిచివేసే చర్యలను విరమించుకోవాలని, ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాల్సిందిగా కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# బోయిన్‌పల్లి మార్కెట్‌లో నూతన షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, జూలై 24.(ప్రజాజ్యోతి):** బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్ అభివృద్ధిలో భాగంగా నిర్మించనున్న జీ+1 షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణ స్థలాన్ని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శు క్రవారం పరిశీలించారు. మార్కెట్‌లో నిర్మించనున్న 18 దుకాణాల కాంప్లెక్స్ స్థలాన్ని పరిశీలించిన అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, బోయిన్‌పల్లి మార్కెట్ అభివృద్ధికి సహకరిస్తున్న మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. త్వరలోనే జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా ఈ నూతన కాంప్లెక్స్ నిర్మాణానికి భూమిపూజ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. బోయిన్‌పల్లి మార్కెట్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేసి వ్యాపారులు, వినియోగదారులకు మరింత మెరుగైన వసతులు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఆనంద్‌బాబు, సెక్రటరీ వెంకటేష్, కాంగ్రెస్ నాయకులు, మార్కెట్ ప్రతినిధులు పాల్గొన్నారు.



# జగద్గిరిగుట్ట సీఐ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్ సురేష్ సార్

**మర్యాదపూర్వక కలిసిన ఎక్స్ కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రషీద్ అన్న**

**జిల్లా స్పోక్ పర్సన్ భరత్ గౌడ్, 279 డివిజన్ రోడమేస్త్రి నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమస్తా మధుసూదన్**



**కుత్బుల్లాపూర్ జులై 24(ప్రజా జ్యోతి )** గుమస్తా మధుసూదన్ ఆధ్వర్యంలో 279 రోడమేస్త్రి నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మైనార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ కాంగ్రెస్ నాయకులు సీఐ ఎన్ సురేష్ సార్ కల్సి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు బలరాం, వెంకటేష్,రాజరెడ్డి,నరేష్ రామకృష్ణ,రాంరెడ్డి బాబురావు, కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సాయి, కాంగ్రెస్ పార్టీ మైనారిటీ నాయకులు రజాక్, సలీం,మొయిన్,అంజాద్ అసిఫ్,పాషా,ముస్తాకిమ్,యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ సల్మాన్ సంజయ్ వికారం, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# నీట్ పరీక్షల నిర్వహణలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం

**విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ పదవికి వెంటనే రాజీనామా చేయాలి**

**ప్రజల హక్కుల కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం నిర్వహించిన ర్యాలీలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు**







**కూకట్ పల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి)** :కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిరసనకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ పిలుపునిచ్చిన ర్యాలీలలో శుక్రవారం ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ విజయవంతంగా జరిగింది. శంషిగూడా చౌరస్తా నుంచి గుడ్ విల్ హోటల్ చౌరస్తా" వరకు డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి, యువత భవిష్యత్తు కోసం పోరాడుతున్న రాహుల్ గాంధీ కి మద్దతుగా ర్యాలీ నిర్వహించారు. దేశవ్యాప్తంగా విద్యార్థులపై దాడులు, అరెస్టులకు వ్యతిరేకంగా నిరసనలు, ప్రజల నుండి లభిస్తున్న మద్దతును చూస్తుంటే, ప్రతిపక్ష నాయకులపై జరిగిన అక్రమ అరెస్టులకు కేంద్ర ప్రభుత్వం వెంటనే క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేస్తూ నిరసన తెలిపారు. కాంగ్రెస్ నాయకుల అరెస్టు ప్రజాస్వామ్య హక్కులపై దాడి అని, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టులు ప్రజాస్వామ్య విరుద్ధమని, నీట్ పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అణిచివేతకు పాల్పడుతుందని, నీట్ అక్రమాలకు బాధ్యత వహిస్తూ,(విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్) కారణమని, కావున వారు వెంటనే తమ పదవిని రాజీనామా చేయాలనీ "ఉమ్మడి ఆల్విన్ కాలనీ 124 డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు" పట్వారీ శశిధర్ డిమాండ్ చేశారు. ర్యాలీల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ, ఈ నిరసన కార్యక్రమంలో తమ మద్దతు తెలియజేశారు. అగ్రనేతల అక్రమ అరెస్టులకు నిరసనగా, కేంద్ర ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని ఖండిస్తూ, ఆల్విన్ కాలనీ డివిజన్ లో 'ధర్నా' ర్యాలీలో పాల్గొని కేంద్ర ప్రభుత్వ తీరుపై ప్రజలు భారీ ఎత్తున పాల్గొని శాంతియుతంగా తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్, సీనియర్ నాయకులు, మహిళా నాయకులు, యూత్ కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, యువకులు, టీం పట్వారీ తదితరులు భారీ ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# అల్వాల్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు.. హాజరైన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి




**అల్వాల్, జూలై 24 ప్రజా జ్యోతి** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను అల్వాల్‌లో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. అల్వాల్ సర్కిల్ బీఆర్ఎస్ నాయకుడు నేమూరి శ్రీధర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఐజీ విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, ఎంబీసీ మాజీ చైర్మన్ నందికంటి శ్రీధర్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలను గుర్తు చేస్తూ, ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన ఎల్లప్పుడూ ముందుంటారని పేర్కొన్నారు. పార్టీ శ్రేణులు ఐక్యంగా పనిచేసి ప్రజల విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లడ్డు, డోలి రమేష్, శ్రీనివాస్, రమేష్, నర్ల సురేష్, యాదగిరి గౌడ్, అరుణ్, హనుమంతు, సురేష్, రాజేందర్, సరిత రమేష్, సులోచన, అమృతతో పాటు బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# ఇంద్రారెడ్డి నగర్‌లో మెగా కార్డన్ సెర్చ్ యాభై రెండు బైకులు ఐదు ఆటోలు వాహనాలు సీజ్..




**శంకర్ పల్లి జులై 24( ప్రజా జ్యోతి )** రంగారెడ్డి జిల్లా మోకిలా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇంద్రారెడ్డి నగర్‌లో శుక్రవారం పోలీసులు చేపట్టిన మెగా కార్డన్ సెర్చ్‌లో పలు అక్రమాలు వెలుగులోకి వచ్చాయి. గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో గంజాయి విక్రయాలు, దొంగిలించిన వాహనాలు ఉన్నాయనే ప్రచారం నేపథ్యంలో విశ్వసనీయ సమాచారంతో చేవెళ్ల ఏసిపి కిషన్ నాయక్ ఆధ్వర్యంలో పోలీసులు తెల్లవారుజాము నుంచే ప్రత్యేక సోదాలు నిర్వహించారు.
ఉన్నతాధికారుల పర్యవేక్షణలో జరిగిన ఈ కార్డన్ సెర్చ్‌లో ఇళ్లు, గల్లీలు, ఖాళీ స్థలాలు, అనుమానాస్పద ప్రాంతాలు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సరైన పత్రాలు లేని 52 ద్విచక్ర వాహనాలు, 5 ఆటోలను గుర్తించారు. సంబంధిత వాహనాలను కలిగి ఉన్న వారిపై కేసులు నమోదు చేసి, మొత్తం 57 వాహనాలను సీజ్ చేశారు.సీజ్ చేసిన వాహనాలు దొంగతనాలకు సంబంధించినవేనాఇతర జిల్లాల్లో నమోదైన కేసులతో వాటికి ఏమైనా సంబంధం ఉందా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగించారు వాహనాల చాసిస్, ఇంజిన్ నంబర్ల ఆధారంగా వాటి అసలు యజమానులను గుర్తించి ప్రక్రియ కూడా చేపట్టినట్లు తెలిపారు, ఇంద్రారెడ్డి నగర్‌లో చేపట్టిన ఈ కార్డన్ సెర్చ్ స్థానికంగా కలకలం రేపింది. నేర కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపేందుకు ఇలాంటి ప్రత్యేక తనిఖీలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

# తలకొండపల్లిని హరిత గ్రామంగా తీర్చిదిద్దుతాం

**ప్రతి ఒక్కరు తమ ఇంటి వద్ద మొక్కలు నాటాలి**

**తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్**



**తలకొండపల్లి,జూలై 24 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లిని హరిత గ్రామంగా తీర్చిదిద్దుతామని తలకొండపల్లి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ అన్నారు.పచ్చదనం పెంపు మరియు పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా తలకొండపల్లి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటికి ఒక చెట్టు కార్యక్రమం మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కటికెల శేఖర్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...వాతావరణ మార్పులు మరియు పెరుగుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని ప్రతి ఇంటి వద్ద ఒక చెట్టును పెంచే బాధ్యత తీసుకోవాలని గ్రామస్తులకు పిలుపునిచ్చారు.తలకొండపల్లి గ్రామాన్ని రాబోయే రోజుల్లో హరిత గ్రామంగా తీర్చిదిద్దడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నూకం కోటేశ్వర్ ముదిరాజ్,గ్రామ పంచాయతీ సెక్రటరీ సత్యం,వార్డు సభ్యులు జ్యోతికిషోర్,వెంకటేష్ యాదవ్,తిరుమని రవి గౌడ్,ఎరుకలి దశరథ్,మల్లేష్,నర్సింహా,వాసు,శ్రీను, చంద్రయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కంటోన్మెంట్‌లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి స్థలాల పరిశీలన

**మొదటి విడతలో 480 ఫ్లాట్లు -- అర్హులు ఆగస్టు 10లోగా దరఖాస్తు చేసుకోవాలని ఎమ్మెల్యే శ్రీగణేష్ సూచన**



**బోయిన్ పల్లి, జూలై 24.(ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గంలో క్యూర్ ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద నిర్మించనున్న గృహాల కోసం ప్రతిపాదించిన స్థలాలను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు. తిరుమలగిరి మండలంలోని బోయిన్‌పల్లి మార్కెట్ సమీపంలో ప్రతిపాదించిన స్థలంతో పాటు, మారేడ్‌పల్లి మండలంలోని మహేంద్ర హిల్స్ ప్రాంతంలో గుర్తించిన స్థలాలను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి పరిశీలించి, నిర్మాణానికి అనుకూలతపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, కంటోన్మెంట్ నియోజకవర్గానికి మొదటి విడతలో 480 ఇందిరమ్మ ఫ్లాట్లు మంజూరయ్యాయని తెలిపారు. ఈ గృహాలు పట్టణ పేదలకు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అర్హులైన లబ్ధిదారులందరూ వచ్చే నెల 10వ తేదీలోగా దరఖాస్తు చేసుకుని ప్రభుత్వ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ పరిశీలనలో ఎస్ ఐ ఆర్ కోఆర్డినేటర్ సంకి రవీందర్ బాబు, రెవెన్యూ, గృహనిర్మాణ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు గోల్డ్ లోన్ లో నమ్మకమైన సేవలు అందించడం చోళ లక్ష్యం

**ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హెడ్ కూరపాటి వెంకట మురళీధర్**

**శామీర్‌పేటలో చోళ గోల్డ్ లోన్ బ్రాంచ్ ప్రారంభం**



**శామీర్ పేట్, జూలై 24,(ప్రజాజ్యోతి)** ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ గోల్డ్ లోన్ లో నమ్మకమైన సేవలు అందించడమే లక్ష్యమని ఉమ్మడి తెలుగు రాష్ట్రాల హెడ్ కూరపాటి వెంకట మురళీధర్ అన్నారు. శుక్రవారం మల్కాజ్ గిరి మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్- 300 శామీర్‌పేటలో చోళ గోల్డ్ లోన్ బ్రాంచ్ ను ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శామీర్‌పేటలో తమ నూతన బ్రాంచ్ ను ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు. శామీర్‌పేట చుట్టుపక్కల ప్రజలకు గోల్డ్ లోన్ లో త్వరితగతిన మెరుగైన సేవలు అందించేందుకు చోళ గోల్డ్ లోన్ అందుబాటులో ఉంటుందన్నారు. వీలైన ప్రజలు బ్రాంచ్ ని సందర్శించి చోళ గోల్డ్ లోన్ సేవలు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో చోళ గోల్డ్ లోన్ ఆర్.బి.ఎం డి. వెంకట రెడ్డి, ఏ.ఆర్.బి.ఎం అరుణ్ రెడ్డి, బ్రాంచ్ మేనేజర్ శ్రీకాంత్, ఆపరేషన్ మేనేజర్ శ్రీకాంత్, రిలేషన్షిప్ మేనేజర్ రాఘవాణి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సర్ ఎఫెక్ట్.. తెలంగాణలో 24 లక్షల ఓట్లు మాయం



**ఉప్పల్, జులై24,(ప్రజాజ్యోతి):** తెలంగాణలో జరుగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్ )లో భాగంగా దాదాపు 24 లక్షల ఓట్లు తొలగే అవకాశం ఉందని అధికారులు తెలిపారు,తెలంగాణ రాష్ట్రం లో 3.38 కోట్ల ఓటర్లు ఉండగా,71.34 శాతం ఎన్యూమరేషన్ ఫారాల డిజిటలైజేషన్ పూర్తైంది.. బీఎల్ఓల పరిశీలనలో 6.50 లక్షల మంది మరణించిన ఓటర్లు, 12 లక్షలకు పైగా శాశ్వతంగా ఇతర ప్రాంతాలకు వెళ్లినవారు, 2.60 లక్షల డూప్లికేట్ ఓటర్లు, 78 వేల మంది ఆచూకీ లేని ఓటర్లు గుర్తించబడ్డారు.వచ్చే నెల 3న ముసాయిదా ఓటరు జాబితా విడుదలయ్యే సమయానికి ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశశీ ఉందని అధికారులు పేర్కొన్నారు.

# ప్రజాహితమే కొండా వెంకట రంగారెడ్డి ఆశయం

### మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం
### వర్ధంతి సందర్భంగా ఘన నివాళు లర్పించిన బీజేపీ నేతలు

**చేవెళ్ల, జూలై 24(ప్రజా జ్యోతి):** తెలంగాణ గర్వించదగ్గ మహనీయుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, సంఘ సంస్కర్త కొండా వెంకట రంగారెడ్డి వర్ధంతి సందర్భంగా చేవెళ్లలో భారతీయ జనతా పార్టీ నాయకులు ఘనంగా నివాళు లర్పించారు. చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అనంతరెడ్డి ఆధ్వర్యంలో కొండా వెంకట రంగారెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కె.ఎస్. రత్నం మాట్లాడుతూ.. "ప్రజాహితమే కొండా వెంకట రంగారెడ్డి ఆశయం. ప్రజల హక్కులు, తెలంగాణ ఆత్మగౌరవం కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు ఆయన. నిజాం పాలనలోని అన్యాయాలకు ధైర్యంగా ఎదురు నిలిచి ప్రజల్లో చైతన్యం నింపిన గొప్ప నాయకుడిగా చరిత్రలో నిలిచిపోయారు" అని అన్నారు.స్వాతంత్ర్య సమరంలో కీలక పాత్ర పోషించడంతో పాటు విద్య, సామాజిక న్యాయం, రైతుల సంక్షేమం కోసం విశేష కృషి చేశారని పేర్కొన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ తొలి ఉప ముఖ్యమంత్రిగా ప్రజాహిత పరిపాలన అందిస్తూ నిజాయితీ, విలువలకు పెద్దపీట వేశారని కొనియాడారు. తెలంగాణ అభివృద్ధికి ఆయన చేసిన సేవలకు గుర్తింపుగానే నేటి రంగారెడ్డి జిల్లాకు ఆయన పేరు పెట్టారని తెలిపారు. ప్రస్తుత తరం కొండా వెంకట రంగారెడ్డి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలని, అధికారం కోసం కాకుండా ప్రజాసేవ కోసం రాజకీయాలు చేయాలనే సందేశాన్ని ఆయన జీవితం అందిస్తోందని రత్నం అన్నారు. నిజాయితీ, నిబద్ధత, సేవాభావంతో పనిచేసే నాయకులే ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీశైలం, బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ వైభవ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా ఎస్సీ



మోర్చా కార్యదర్శి ఎర్రవల్లి అశోక్, చేవెళ్ల మున్సిపల్ జనరల్ సెక్రటరీ చేగుర్ ప్రవీణ్ రెడ్డి, మున్సిపల్ ఉపాధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి, తెలుగు శ్రీనివాస్, బీజేవైఎం నాయకులు బండారు చంద్రశేఖర్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, వడ్డే గణేష్, జయసింహారెడ్డి, వడ్ల అక్షయ్, రాఘవేంద్ర చారి, బీజేపీ నాయకుడు పాగా వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# భీమ్రావు నగర్‌లో పార్కు స్థల వివాదం.. నిర్మాణ అనుమతి రద్దు చేయాలని కాలనీవాసుల ఆందోళన

**అల్వాల్, జూలై 24 ప్రజా జ్యోతి** ఓల్డ్ అల్వాల్‌లోని భీమ్రావు నగర్‌లో పార్కు స్థలంగా స్థానికులు పేర్కొంటున్న ప్రదేశంలో నిర్మాణ పనులు చేపట్టడంపై వివాదం నెలకొంది. నిర్మాణాన్ని తక్షణమే నిలిపివేసి, ఇంటి నిర్మాణానికి జారీ చేసిన అనుమతిని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కాలనీవాసులు ఆందోళన నిర్వహించారు. కాంగ్రెస్ మల్కాజిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి తోట లక్ష్మీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసనకు మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు మద్దతు తెలిపారు. అనంతరం రెవెన్యూ అధికారులు వివాదాస్పద స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీవాసుల కథనం ప్రకారం, భీమ్రావు నగర్ లేఅవుట్‌లో ఈ స్థలాన్ని పార్కు కోసం కేటాయించారని, ఎన్నో ఏళ్లుగా అదే ఉద్దేశంతో పరిరక్షిస్తున్నామని తెలిపారు. అలాంటి స్థలంలో నిర్మాణానికి అనుమతి ఎలా జారీ చేశారో స్పష్టం చేయాలని వారు ప్రశ్నించారు. నిర్మాణ పనులను వెంటనే నిలిపివేసి, మంజూరు చేసిన అనుమతిని రద్దు చేయాలని అధికారులను కోరారు.

ఈ సందర్భంగా మాట్లాడిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, తాను ఎమ్మెల్యేగా పనిచేయడమే కాకుండా అల్వాల్ ప్రాంత నివాసిగా రెండు దశాబ్దాలకుపైగా ఈ ప్రాంత పరిస్థితులను ప్రత్యక్షంగా గమనించానన్నారు. స్థలానికి సంబంధించిన పూర్తి రికార్డులు, లేఅవుట్ వివరాలు, రెవెన్యూ పత్రాలను సమగ్రంగా పరిశీలించి నిర్మాణ అనుమతి జారీ ప్రక్రియపై నిష్పక్షపాత విచారణ చేపట్టాలని అధికారులను కోరారు. నిరసన ప్రాంగణం నుంచే మైనంపల్లి హనుమంతరావు అల్వాల్ తహసీల్దార్, మల్కాజిగిరి జోనల్ కమిషనర్‌లతో ఫోన్‌లో మాట్లాడి, లేఅవుట్, రెవెన్యూ రికార్డులు, నిర్మాణ అనుమతి పత్రాలను పూర్తిగా పరిశీలించి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పార్కు స్థలాన్ని పరిరక్షించే విషయంలో కాలనీవాసులకు తాను పూర్తి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆందోళన అనంతరం అల్వాల్ తహసీల్దార్ రాములు, డిప్యూటీ తహసీల్దార్ పృథ్వి భీమ్రావు నగర్‌కు చేరుకుని వివాదాస్పద స్థలాన్ని పరిశీలించారు. నిర్మాణ



పనుల పరిస్థితి, స్థలానికి సంబంధించిన వివరాలను స్థానికుల నుంచి తెలుసుకున్నారు. సంబంధిత పత్రాలు, రెవెన్యూ రికార్డులను పరిశీలించిన అనంతరం నిబంధనల మేరకు తదుపరి చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు.

ఈ నిరసనలో మాజీ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్‌తో పాటు స్థానిక నాయకులు, భీమ్రావు నగర్ కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ కార్డుదారులు తప్పనిసరిగా ఈ-కేవైసీ పూర్తి చేయాలి

### కొత్త రేషన్ కార్డులు, కొత్తగా సభ్యుల పేర్లు చేర్చిన వారు వెంటనే రేషన్ దుకాణాన్ని సంప్రదించాలి
### ఆధార్, రేషన్ కార్డు, కుటుంబ సభ్యులతో ఈ-కేవైసీ చేయించుకోండి: 23వ వార్డు కౌన్సిలర్ కాంట్రావత్ రమేష్ ప్రియాంక

**మొయినాబాద్, జూలై 24 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ 23వ వార్డు కౌన్సిలర్ కాంట్రావత్ రమేష్ ప్రియాంక వార్డు ప్రజలకు ముఖ్యమైన సూచనలు చేశారు. ఇటీవల కొత్తగా రేషన్ కార్డులు మంజూరైన కుటుంబాలు, అలాగే ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులో కొత్తగా పిల్లలు లేదా ఇతర కుటుంబ సభ్యుల పేర్లు నమోదు చేయించుకున్న వారు తప్పనిసరిగా ఈ-కేవైసీ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రతి రేషన్ కార్డుదారుడు ఈ-కేవైసీ చేయించుకోవడం అవసరమని, ఈ ప్రక్రియ పూర్తయితేనే భవిష్యత్తులో రేషన్ బియ్యం, ఇతర ఆహార భద్రత పథకాల ప్రయోజనాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా అందుతాయని తెలిపారు. ప్రజలు చివరి నిమిషం వరకు వేచి చూడకుండా వీలైనంత త్వరగా సమీప రేషన్ దుకాణాన్ని సందర్శించాలని సూచించారు. ఈ-కేవైసీ కోసం కుటుంబ సభ్యులందరూ వ్యక్తిగతంగా హాజరుకావాలని, ఆధార్ కార్డు, రేషన్ కార్డు తప్పనిసరిగా వెంట తీసుకురావాలని తెలిపారు. బయోమెట్రిక్ ధృవీకరణ అనంతరం ఈ-కేవైసీ ప్రక్రియ పూర్తి అవుతుందని వివరించారు. అర్హులైన ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ సూచనలను పాటించాలని కాంట్రావత్ రమేష్ ప్రియాంక విజ్ఞప్తి చేశారు. వార్డు ప్రజలకు అవసరమైన సమాచారం అందించేందుకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని, ఎలాంటి సందేహాలు ఉన్నా రేషన్ డీలర్ లేదా స్థానిక ప్రజాప్రతినిధులను సంప్రదించాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు నిరంతరాయంగా అందుకోవాలంటే ఈ-కేవైసీని నిర్లక్ష్యం



చేయకుండా వెంటనే పూర్తి చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# బహిరంగ ప్రదేశాల్లో నిర్మాణ వ్యర్థాలను వేసిన వారికి కఠినమైన శిక్షలు

### ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరి జయేష్ రంజన్

**శేరిలింగంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్ నగర సుందరీకరణ కోసం ప్రభుత్వం ఒకవైపు కృషి చేస్తుంటే, మరోవైపు నగరం చుట్టూరా పేరుకుపోతున్న నిర్మాణ వ్యర్థాలతో అభివృద్ధికి అడ్డం పడుతోందని తెలంగాణ రాష్ట్ర స్పెషల్ చీఫ్ సెక్రటరీ, హైదరాబాద్ మెట్రోపాలిటన్ ఏరియా ఉన్నతాధికారి జయేష్ రంజన్ అన్నారు. ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియాలో కనస్ట్రక్షన్ అండ్ డిమోలిషన్ ఛాలెంజెస్ పై శుక్రవారం జరిగిన వర్క్ షాప్ లో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. నగరానికి 160 కిలోమీటర్ల చుట్టూరా వున్న వున్న ఔటర్ రింగ్ రోడ్ తో పాటుగా అంతే దూరం గల సర్వీస్ రోడ్ వెంబడి కూడా నిర్మాణ వ్యర్థాలతో నగరం దుర్గంధంగా తయారయిందని, ఇటీవల జరి99రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో గమనించినప్పుడు నగరంలోని సుమారు 60 నుండి 80 చెరువులలో నిర్మాణ వ్యర్థాలను వేస్తూ వాటిని కూడా పూడ్చి వేస్తున్న తీరును చూస్తుంటే తన హృదయం బాధతో బరువెక్కిందన్నారు. నిర్మాణ వ్యర్థాలను నిర్లక్ష్యంగా పడవేస్తూ ప్రజల ఆరోగ్యాన్ని, నగర అందాన్ని నాశనం చేస్తున్న వారు ఇందుకు సిగ్గు పడాలన్నారు. ఐకియా సమీపంలోని నిర్మాణ వ్యర్థాల కొండను తొలగించాలంటే ప్రభుత్వానికి 80 నుండి వంద కోట్ల ఖర్చు అవుతుందని, ఇందుకు ఎవరు బాధ్యులన్నారు. ఒకప్పటి అందమైన హైదరాబాద్ నగరం ఈరోజు ఇండోర్, జబల్ పూర్, లక్నో, చెన్నయ్ నగరాల వెనకాల ఉందన్నారు. ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన జీవో 626 ప్రకారంగా నిర్మాణ వ్యర్థాలను నిర్లక్ష్యం చేసేవారికి కఠినమైన శిక్షలు ఉంటాయని. వేస్ట్ ప్రాసెస్సింగ్ ప్లాంట్లకు ఈ నిర్మాణ వ్యర్థాలను తరలించినపుడు, రీసైక్లింగ్ తో మరొక అందమైన మెటీరియల్ వస్తుందని, బిల్డర్స్ వారిని సంప్రదించాలన్నారు.ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా, తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో జరిగిన ఈ వర్క్ షాప్ లో మరొక ముఖ్య అతిథిగా హాజరైన మెంబర్ సెక్రెటరీ తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు జి. రవి మాట్లాడుతూ నగరంలో రోజుకు సుమారు 2 వేల మెట్రిక్ టన్నులనిర్మాణ వ్యర్థాలు వస్తున్నాయని, రోజు ఉత్పత్తి అయ్యే ఏడు వేల టన్నుల చెత్తకు ఇది అదనమన్నారు. వాతావరణ కాలుష్యాన్ని చేస్తున్న అనేక పరిశ్రమలపై తాము చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వులు 626 గురించి ఆయన విపులంగా వివరించారు.ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజీ ఆఫ్ ఇండియా డైరెక్టర్ కల్నల్ హర్ పాల్ సింగ్ గ్రేవల్ మాట్లాడుతూ నగరాలూ నిర్మాణ వ్యర్థాలతో నిండిపోతున్నాయని కాంక్రీట్ , మట్టి, స్టీల్, చెక్క, ఇటుకలతోపాటుగా ప్లాస్టిక్ వేస్టేజ్ , ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫర్నిచర్, గుట్టల్లాగా పేరుకుపోయి కాలుష్యాన్ని పెంచడం పెంచడం జరుగుతుందన్నారు. రీ సైక్లింగ్ ప్లాంట్స్ ను తప్పనిసరిగా ఉపయోగించుకోవాలని గ్రేవల్ ప్రజలను కోరారు.వివిధ మున్సిపాలిటీలలో పనిచేస్తున్న అసిస్టెంట్ ఇంజనీర్స్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్స్, హెల్త్ అండ్ శానిటేషన్ అధికారులు, హైడ్రా సిబ్బంది సుమారు 300 మంది హాజరైన ఈ సమావేశంలో పొల్యూషన్ కంట్రోల్ బోర్డు లో కనస్ట్రక్షన్




అండ్ డెమొలిషన్ వేస్ట్ మేనేజిమెంట్ రూల్స్, ఎన్ఫోర్స్ మెంట్ , మోనిటరింగ్ గురించి పొల్యూషన్ కంట్రోల్ బోర్డులో సీనియర్ ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ ఎం. సృజన, మునిసిపాలిటీలలో నిర్మాణ వ్యర్థాల రూల్స్ , ప్లానింగ్, కలెక్షన్, రవాణా , యూసర్ చార్జెస్, కలెక్షన్ సెంటర్స్ ఆపరేషనల్ ఛాలెంజెస్ గురించి మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమీషనర్ రఘు ప్రసాద్, నిర్మాణ వ్యర్థాల రీ సైక్లింగ్ టెక్నాలజీస్ , క్వాలిటీ కంట్రోల్ గురించి సోమ శ్రీనివాస రెడ్డి ఇంజనీరింగ్ కనస్ట్రక్షన్ రఘు, అర్బన్ లోకల్ బాడీల బాధ్యతల గురించి జి.హెచ్.ఎం.సి సూపరింటెండెంట్ ఇంజనీర్ ఆర్.శ్రీనివాస రెడ్డి, సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ హెల్త్ అండ్ శానిటేషన్ అడిషనల్ కమీషనర్ జి, వేణు గోపాల్ రెడ్డి తదితరులు ప్రసంగించారు. కార్యక్రమ సమన్వయ కర్తలుగా ఎస్కీ సెంటర్ ఫర్ క్లయిమేట్ చేంజ్ హెడ్ డాక్టర్ కె. చంద్రకళ, ఫాకల్టీ డాక్టర్ అది నరేష్, ప్రోగ్రాం అసిస్టెంట్ బి. సమీరా వ్యవహరించారు.

# చెరువు సుందరీకరణ పనులతో దెబ్బతిన్న ట్రంక్ లైన్‌కు వెంటనే మరమ్మతులు చేపట్టాలి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్

**ఉప్పల్ జులై 24 ప్రజా జ్యోతి** హెచ్ఎంటీ నగర్ పెద్ద చెరువు సుందరీకరణ పనుల్లో భాగంగా మట్టి తరలిస్తున్న భారీ వాహనాలు, యంత్రాలు చెరువు కట్టపై నిరంతరం రాకపోకలు సాగించడంతో ఇందిరానగర్ చెరువు కట్టపై నిర్మించిన స్టాం వాటర్ డ్రెయిన్ (ట్రంక్ లైన్)కు చెందిన పలు



మ్యాన్‌హోల్స్ దెబ్బతిని మూతలు కూలిపోయాయి. దీంతో మ్యాన్‌హోల్స్‌లో మట్టి, పూడిక పేరుకుపోయి డ్రైనేజీ ప్రవాహానికి అంతరాయం ఏర్పడింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్ సంఘటనా స్థలాన్ని పరిశీలించి, చెరువు సుందరీకరణ పనులు చేపడుతున్న హైడ్రా అధికారులకు ఫిర్యాదు చేశారు. అనంతరం సంబంధిత కాంట్రాక్టర్‌ను సంఘటనా స్థలానికి రప్పించి, దెబ్బతిన్న మ్యాన్‌హోల్స్‌ను పరిశీలింప జేశారు. విరిగిపోయిన మ్యాన్ హోల్ మూతలను వెంటనే మరమ్మతు చేయడంతో పాటు మ్యాన్‌హోల్స్‌లో పేరుకు పోయిన మట్టి, పూడికను పూర్తిగా తొలగించి డ్రైనేజీ వ్యవస్థను యథావిధిగా పునరుద్ధరించాలని హైడ్రా అధికారులకు కాంట్రాక్టర్‌కు తెలియజేశారు,దీనిపై స్పందించిన కాంట్రాక్టర్ తక్షణమే మరమ్మతు పనులు, పూడిక తొలగింపు పనులు ప్రారంభిస్తామని హామీ ఇచ్చారు,ఈ కార్యక్రమంలో విట్టల్ యాదవ్, కట్ట బుచ్చన్న గౌడ్, చంద్రశేఖర్, గయాజ్ భాయ్, సజు భాయ్, అంజాద్ భాయ్, రఫీ భాయ్, అయూబ్ భాయ్, జహీర్ భాయ్, జహంగీర్ భాయ్, అఫ్సర్ భాయ్, కరీమ్ భాయ్, ఇబ్రహీం భాయ్, అమీర్ భాయ్, నాగేశ్వరరావు, అమీర్ ఖాదర్, తులసీరామ్ నాయక్, శివరాత్రి నరసింహులు, షానవాజ్, యూసుఫ్ భాయ్, నర్సింహ, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్ జన్మదినం సందర్భంగా చీరల పంపిణీ

### మున్సిపల్ మహిళా కార్మికులు, మహిళలకు చీరలు అందజేసిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**బోయిన్ పల్లి, జూలై 24.(ప్రజా జ్యోతి):** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్‌లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ ఆధ్వర్యంలో మున్సిపల్ మహిళా కార్మికులు, ఓల్డ్ బోయిన్‌పల్లి--



హస్మత్‌పేట్ డివిజన్‌ల మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు లబ్ధిదారులకు స్వయంగా చీరలను అందజేశారు. అనంతరం కేటీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ ముద్దం నర్సింహా యాదవ్ మాట్లాడుతూ, ప్రజాసేవకు అంకితమైన నాయకుడు కేటీఆర్ జన్మదినాన్ని ప్రతి ఏడాది సేవా కార్యక్రమాలతో నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని చెప్పారు. సమాజానికి సేవలందిస్తున్న మున్సిపల్ మహిళా కార్మికుల సేవలను గుర్తిస్తూ వారికి చీరలు అందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ, కేటీఆర్ జన్మదినాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. సమాజ సేవలో ముందుండే మున్సిపల్ మహిళా కార్మికుల సంక్షేమానికి తమ సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ మహిళా కార్మికులు, మహిళలు, స్థానిక ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు

**ఉప్పల్ జులై 24 ప్రజా జ్యోతి** బి ఆర్ ఎస్ సీనియర్ నాయకుడు పిల్లి నాగరాజు ఆధ్వర్యంలో ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు ఉప్పల్ అబి దత్త సాయి అనాధ ఆశ్రమంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిపారు, ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ నాయకులు అనాధ ఆశ్రమం విద్యార్థులు అనాధ ఆశ్రమం నిర్వాహకులు ప్రసాద్ పాల్గొని కేక్ కట్



చేయడం జరిగింది . ఈ సందర్భంగా పిల్లలకు ఫీట్ అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన టిఆర్ఎస్ నాయకులు పిల్లి నాగరాజుకు పలువురు నాయకులు కేటీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు అలాగే ఇట్టి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన బి ఆర్ యస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజుకు విద్యార్థులు నిర్వాహకులు ప్రసాద్ ధన్యవాదాలు తెలియజేశారు

# దళిత నాయకులను పక్కన పెడుతున్నారని బిఆర్ఎస్ నాయకులపై ఆరోపణ

**తలకొండపల్లి,జూలై 24 (ప్రజాజ్యోతి)** తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు దళిత నాయకులను ఉద్దేశపూర్వకంగా అవమానిస్తున్నారని దళిత నాయకులు శుక్రవారం ఆరోపించారు.కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలీ శ్రీనివాస్ రెడ్డిలకు సంబంధించిన వర్గీయులు ఏకమై గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులకు పార్టీ కార్యక్రమాలు నిర్వహించేటప్పుడు దళిత కార్యకర్తలకు,ముఖ్య నాయకులకు ఎటువంటి సమాచారం ఇవ్వడం లేదని వారు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ దళిత భారత రాష్ట్ర సమితి నాయకులు ఆగ్రహం వ్యక్తం



చేశారు.దళితులమనే ఉద్దేశంతోనే మమ్మల్ని అవమానిస్తున్నారని మండిపడ్డారు.పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానం ఇవ్వడం లేదని కుల వివక్ష చూపిస్తున్నారని ఏదుల శరత్ చంద్ర,ఏదుల అనిల్,ముకురాల అశోక్ గౌడ్,ముకురాల ఆంజనేయులు గౌడ్ తదితరులు పేర్కొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com

# పీక్ అవర్లలో బస్సులకు బ్రేక్

**ట్రావెల్స్ నిర్వాహకులకు గచ్చిబౌలి ట్రాఫిక్ పోలీసుల హెచ్చరిక**

**నో ఎంట్రీ వేళల్లో భారీ బస్సులకు అనుమతి లేదు -- నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**

**రంగారెడ్డి జూలై 24 (ప్రజాజ్యోతి)** నగరంలో ట్రాఫిక్ రద్దీని తగ్గించి, రోడ్డు భద్రతను మరింత బలోపేతం చేయాలనే ఉద్దేశంతో గచిబౌలి ట్రాఫిక్ పోలీసులు ప్రైవేట్ ట్రావెల్స్ బస్ ఆపరేటర్లతో కీలక సమావేశం నిర్వహించారు. షేర్ లింగంపల్లి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ (డీసీపీ) ఎస్. రవికుమార్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీ హన్మంతరావు, మాధాపూర్ ట్రాఫిక్ డివిజన్ ఏసీపీ కె. చంద్రశేఖర్ రెడ్డి, గచిబౌలి, కొల్లూరు ట్రాఫిక్ స్టేషన్ హౌస్ ఆఫీసర్లు, గచిబౌలి ట్రాఫిక్ అదనపు ఇన్‌స్పెక్టర్‌తో పాటు పలువురు ట్రావెల్స్ నిర్వాహకులు పాల్గొన్నారు. పీక్ అవర్లలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా చూడడంతో పాటు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని పలు కీలక ఆదేశాలు జారీ చేశారు. నోటిఫై చేసిన 'నో ఎంట్రీ' సమయాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ భారీ ట్రావెల్స్ బస్సులు నగరంలోకి ప్రవేశించరాదని స్పష్టం చేశారు. ఆ సమయంలో ప్రయాణికుల రవాణా అవసరమైతే మినీ షటిల్ వాహనాల ద్వారా పికప్, డ్రాప్ సదుపాయం కల్పించాలని సూచించారు. అలాగే విధుల్లోకి వెళ్లే ముందు ప్రతి డ్రైవర్‌కు తప్పనిసరిగా మద్యపాన పరీక్షలు నిర్వహించాలని, మద్యం సేవించిన డ్రైవర్లతో వాహనాలు నడపించరాదని ఆదేశించారు. డ్రైవర్లందరూ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, వాహనాల ఫిట్‌నెస్‌ను ఎప్పటికప్పుడు నిర్వహించాలని, ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. ట్రాఫిక్ నిర్వహణలో పోలీసులకు పూర్తి సహకారం అందించాలని, ప్రమాదాల నివారణకు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అధికారులు



ట్రావెల్స్ నిర్వాహకులకు సూచించారు. నో ఎంట్రీ నిబంధనలు, డ్రంకెన్ డ్రైవింగ్ లేదా ఇతర ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని అధికారులు హెచ్చరించారు. నగరంలో సురక్షితమైన, సుగమమైన ట్రాఫిక్ వ్యవస్థ కోసం ట్రావెల్స్ నిర్వాహకులు పోలీసులతో సమన్వయం చేసుకుని పనిచేయాలని గచిబౌలి ట్రాఫిక్ పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# మాతృవియోగంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి

**పట్నం రుక్మమ్మ కన్నుమూత.. రాజకీయ ప్రముఖుల సంతాపం**

**శనివారం గొల్లూరుగూడలో అంత్యక్రియలు**

**నీమ్స్‌లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచిన రుక్కమ్మ**

**కుటుంబ సభ్యులకు పలువురు ప్రముఖుల ప్రగాఢ సానుభూతి**

**మొయినాబాద్ :జూలై 24 (ప్రజా జ్యోతి)** శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మాతృమూర్తి పట్నం రుక్కమ్మ (95) శుక్రవారం సాయంత్రం కన్నుమూశారు. గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె హైదరాబాద్‌లోని నీమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శు క్రవారం సాయంత్రం 7:45 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఆమె మృతి వార్తతో కుటుంబ సభ్యులు, అభిమానులు, రాజకీయ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది.

పట్నం రుక్కమ్మకు ముగ్గురు కుమారులు కీ.శే. పట్నం రాజేందర్ రెడ్డి, శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కుమార్తె పుల్ల నర్మదా రెడ్డి ఉన్నారు. స్వర్గీయ మాజీ హోంమంత్రి పి. ఇంద్రారెడ్డికి ఆమె స్వయానా పెద్ద అక్క కాగా, షాబాద్ మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డికి నానమ్మ. రుక్కమ్మ అంత్యక్రియలు శనివారం షాబాద్ మండలం గొల్లూరుగూడ గ్రామంలోని స్వగృహంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో నిర్వహించనున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రుక్కమ్మ ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న విషయం తెలుసుకున్న పలువురు ప్రముఖులు ఇటీవల ఆసుపత్రికి వెళ్లి పరామర్శించారు. మాజీ హోంమంత్రి పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, మాజీ మంత్రి హరీష్ రావు, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్‌పర్సన్ సునీతా రెడ్డి, మాజీ స్పీకర్ మధుసూదనాచారి తదితరులు కుటుంబ సభ్యులను



పరామర్శించి ధైర్యం చెప్పారు. రుక్కమ్మ మృతి పట్ల పలువురు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, సామాజిక సంస్థల ప్రతినిధులు సంతాపం వ్యక్తం చేశారు. ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, పట్నం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# నిలిచిన భగీరథ నీరు... ప్రజల దాహం తీర్చేందుకు సర్పంచ్ క్షేత్రస్థాయిలో సేవలు

**కేసారం గ్రామంలో తాగునీటి సంక్షోభం.. ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో ప్రజలకు అండగా నిలిచిన సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య**

**మోమిన్‌పేట్. జూలై 24 (ప్రజా జ్యోతి)** వికారాబాద్ జిల్లా మోమిన్‌పేట్ మండల పరిధిలోని కేసారం గ్రామంలో మిషన్ భగీరథ ప్రధాన పైప్‌లైన్‌లో లీకేజీ ఏర్పడటంతో పైనుంచి నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. దీంతో గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రరూపం దాల్చి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితుల్లో గ్రామ ప్రజలు నీటి కోసం ఇబ్బందులు పడకుండా గ్రామ పంచాయతీ సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య స్వయంగా రంగంలోకి దిగి తాగునీటి సరఫరా ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అవసరమైన ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటిని అందిస్తూ గ్రామస్తుల దాహార్తిని తీర్చేందుకు నిరంతరం కృషి చేస్తున్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రతి వార్డులో పరిస్థితిని స్వయంగా పరిశీలిస్తూ తగిన చర్యలు చేపడుతున్నారు. గ్రామంలో తాగునీటి సంక్షోభ సమయంలో ప్రజాప్రతినిధిగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, సమస్య పరిష్కారం కోసం క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న సర్పంచ్ గుజ్జరి కిష్టయ్యను గ్రామస్తులు అభినందిస్తున్నారు. అధికారులు ప్రధాన పైప్‌లైన్ లీకేజీని అత్యవసరంగా మరమ్మతు చేసి, మిషన్ భగీరథ నీటి సరఫరాను త్వరితగతిన పునరుద్ధరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుజ్జరి కిష్టయ్య మాట్లాడుతూ, "ప్రధాన పైప్‌లైన్ మరమ్మతులు పూర్తై భగీరథ నీటి సరఫరా పునరుద్ధరించే వరకు గ్రామ ప్రజలకు



తాగునీటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కొనసాగిస్తాం. ప్రతి ఇంటికి తాగునీరు అందేలా నిరంతరం పర్యవేక్షిస్తున్నాం" అని తెలిపారు.

# ఉద్యోగులకు బదిలీ తప్పనిసరి

**జిన్గుర్తిలో ఘనంగా వేడుకల సమావేశం**

**పంచాయతీ కార్యదర్శులకు ఘన సన్మానం**

**తాండూరు జులై 24 ప్రజా జ్యోతి :-** ప్రభుత్వ ఉద్యోగుల కు ఒక్కస్థానం నుంచి మరో స్థానానికి బదిలీ కావడం తప్పనిసరి అని గ్రామ సర్పంచ్ మడపతి శరణ్, స్థానిక ప్రధానోపాధ్యాయులు విజయ భాస్కర్ రెడ్డి, నాగప్ప లు గుర్తు చేశారు. శుక్రవారం రోజు తాండూరు మండలం జిన్గుర్తి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద స్థానిక సర్పంచ్ శరణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన పంచాయతీ కార్యదర్శి రాములు వీడుకోల సమావేశానికి పలువురు ప్రభుత్వ ఉద్యోగులు ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్యదర్శిగా రాములు గత నాలుగు సంవత్సరాల పాటు ప్రజలకు సన్నిహితంగా ఉంటూ సోదరా భావంతో ముందుకు వెళుతు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన లబ్ధిదారులకు



చేరేవిధంగా ప్రజలకు అవగాహన కల్పిస్తూ పనిచేసారని గుర్తు చేశారు. గత రెండేళ్ల క్రీతం సర్పంచ్ గ సేవలందించిన పట్లోళ్ళ రత్నమ్మ, తదుపరి ఈ గ్రామానికి ప్రత్యేక అధికారి పాలనలో కూడా ఏ విధమైన ఇబ్బందులు తలెత్త కుండా ప్రజలకు సన్నిహితంగా ఉండి పని చేశారని గుర్తు చేశారు. ప్రస్తుతం ఇన్చార్జిగా ఉన్న పంచాయతీ కార్యదర్శి నర్సిరెడ్డి కూడ ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామ అభివృద్ధి కోసం కృషి చేస్తారనే నమ్మకం ఉందన్నారు. ఇదివరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ శరణ్ తనకు ఎంతగానో



సహకరించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ పద్మమ్మ, స్థానిక పెద్దలు రామలింగారెడ్డి, అజ్మత్ అలీ, ఆశమలీ, శామప్ప, శ్రీనివాస్ గౌడ్, పి.రాములు,పి.నర్సిములు,దాసు,దేవదాసు,గోవింద్,ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి నర్సిరెడ్డి, నరేష్ గౌడ్, తదితరులు ఉన్నారు.

## గట్టుఇప్పలపల్లిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు





**తలకొండపల్లి,జూలై 24 (ప్రజాజ్యోతి)** రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారకరామారావు జన్మదిన వేడుకలు తలకొండపల్లి మండలంలోని గట్టుఇప్పలపల్లి గ్రామంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని నిరుపేద కుటుంబానికి చెందిన కళ్యాణ్ కార్ కృష్ణాజి అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రి ఖర్చుల కోసం ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో కేటీఆర్ జన్మదినం పురస్కరించుకుని గ్రామ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రూ.13 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అనంతరం తలకొండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్ర అభివృద్ధిలో కేటీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయమని,ప్రజల సంక్షేమం,పారిశ్రామికాభివృద్ధి, సమాచార సాంకేతిక రంగంలో రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపిన నాయకుడిగా కేటీఆర్ గుర్తింపు పొందారని అన్నారు. కేటీఆర్ భవిష్యత్‌లో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాని,నిండూ నూరేళ్ళ ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య,గ్రామ అధ్యక్షుడు ఏదుల రాజు,ఉపాధ్యక్షుడు కానుగుల జంగయ్య,మండల కృష్ణయ్య,శరత్ చంద్ర శర్మ,సాధిక్,జోలం విజేందర్,శ్రీశైలం,అనంత రాములు,కృష్ణ,బండ చంద్రయ్య, కొండల్, కృష్ణయ్య,వెంకటయ్య,ఇట్యాల నిరంజన్ ,ఈధమయ్య, పెద్దయ్య,రవీందర్, పురుషోత్తం,బాలయ్య,లింగం యాదవ్, రామకృష్ణ,సైదులు యాదవ్,రమేష్,గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగుతుంది

డా. చీమ శ్రీనివాస్, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్




**బోయిన్‌పల్లి, జూలై 24 (ప్రజా జ్యోతి):**తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమం, ఆత్మగౌరవం కోసం ప్రారంభించిన ఉద్యమం విజయవంతమైన దశకు చేరుకుందని, ప్రతి నిజమైన ఉద్యమకారుడికి న్యాయం జరిగే వరకు తమ పోరాటం కొనసాగుతుందని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం చైర్మన్ డా. చీమ శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఏర్పాటై తొమ్మిదేళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమకారులను ఐక్యం చేస్తూ వారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ఉద్యమకారులు, నాయకులు, మహిళా నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు చేపట్టాలని గత ప్రభుత్వాన్ని పలుమార్లు కోరామని, ఉద్యమకారుల సంక్షేమ అంశాన్ని రాష్ట్ర రాజకీయ అజెండాగా తీసుకురావడంలో ఫోరం కీలక పాత్ర పోషించిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఉద్యమకారుల సంక్షేమానికి సంబంధించిన హామీలు చేర్చడంలో కూడా తమ వంతు కృషి ఉందన్నారు. ఇటీవల తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు కమిటీ ఏర్పాటు కావడం ఉద్యమకారుల ఐక్య పోరాటానికి దక్కిన విజయమని పేర్కొన్నారు. కమిటీ అన్ని వర్గాల ఉద్యమకారుల అభిప్రాయాలను సేకరిస్తోందని, అవకాశం రాలేదనే కారణంతో ఎవరూ నిరాశ చెందకుండా కమిటీకి సహకరించాలని కోరారు. ప్రతి నిజమైన తెలంగాణ ఉద్యమకారుడికి గుర్తింపు, సంక్షేమం, సామాజిక న్యాయం అందే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని డా. చీమ శ్రీనివాస్ స్పష్టం చేశారు.

## తమ భూమి చుట్టూ ఉన్న ప్రహరీ గోడ కూల్చిన వారిపై చర్య తీసుకోవాలని పోలీసులను ఫిర్యాదు...



**శంకర్ పల్లి జులై 24 (ప్రజా జ్యోతి )**కోట్లు విలువచేసే తమ భూమి చుట్టూ ఉన్న ప్రహరీని కూల్చి ఆక్రమణకు పాల్పడుతున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైదరాబాద్ కు చెందిన విజయ ఆనంద్ గుప్తా మొకిలా పోలీసులకు ఫిర్యాదు చేశాడు. జన్వాడ గ్రామం సర్వేనెంబర్ 145, 146,147 లో తనకు 6.8 ఎకరాల భూమి ఉందని, తనకు తన తండ్రి నుంచి ఈ భూమి సంక్రమించిందని పేర్కొన్నారు. దీనిలో నుంచి రెండు ఎకరాల భూమి రోడ్డు విస్తరణలో పోయిందన్నారు. మిగిలిన స్థలంలో ఉక్కు పరిశ్రమ, పెట్రోల్ పంపు ఏర్పాటు చేశామని మరో రెండు ఎకరాల ఖాళీ స్థలం ఉందని వివరించారు. కాగా ప్రహరీ ఉన్న ఖాళీ స్థలాన్ని ఆక్రమించేందుకు గుర్తుతెలియని వ్యక్తులు గురువారం జెసిబి లతో వచ్చి ప్రహరీని కూల్చి కంటైనర్ను ఏర్పాటు చేశారు. దీంతో బాధితులు విజయానంద్ గుప్త పోలీసులకు ఫిర్యాదు చేశాడు . ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## ఎంసీఎంఈలో వైభవంగా జగన్నాథ రథయాత్ర వేడుకలు



**బోయిన్ పల్లి,జూలై 24.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ పరిధిలోని తిరుమలగిరి ఆర్మీ ఎంసీఎంఈ కేంద్రంలో ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శ్రీ జగన్నాథ రథయాత్ర మహోత్సవం భక్తిశ్రద్ధల మధ్య ఘనంగా ముగిసింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరైన ఆర్మీ అధికారులు శ్రీ జగన్నాథ స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నిర్వహించిన రథయాత్రలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి పారవశ్యంలో జై జగన్నాథ నినాదాలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఒడియా సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే సాంప్రదాయ నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి, వేడుకలకు వచ్చిన వారిని అలరించాయి. ఈ కార్యక్రమంలో ఒడియా పీపుల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రశ్మిరంజన్ మహాపాత్ర, కమిటీ సభ్యులు, ఆర్మీ అధికారులు, ఒడియా సంఘ సభ్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా తనిఖీలు



**బషీరాబాద్ జులై 24 ప్రజా జ్యోతి** బషీరాబాద్ మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ శాఖ విజిలెన్స్ అధికారులు శ్రీనివాస్, రఘురామ్ ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా బషీరాబాద్ మండల వ్యవసాయ అధికారి (ఎంఏఓ)తో కలిసి మండలంలోని ఎరువుల విక్రయ కేంద్రాలనుతనిఖీచేశారు. ఉ సందర్భంగా ఎరువుల నిల్వలు, విక్రయ రిజిస్టర్లు, స్టాక్ వివరాలు, ధరల పట్టిక ప్రదర్శన, లైసెన్సుల చెల్లుబాటు, అలాగే ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనల అమలును పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు తగిన నిల్వలతో అందుబాటులో ఉంచాలని, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని డీలర్లకు సూచించారు.అదేవిధంగా, రైతులకు విక్రయాల సమయంలో తప్పనిసరిగా బిల్లు ఇవ్వాలని, ఎలాంటి అక్రమ నిల్వలు, బ్లాక్ మార్కెటింగ్ లేదా అధిక ధరలకు విక్రయాలు చేయరాదని విజిలెన్స్ అధికారులు స్పష్టం చేశారు. నిబంధనలను ఉల్లంఘించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తాండూర్ లో 10 కిలోల గంజాయి పట్టుకున్న పోలీసులు

ఓ బాలుడి చేతిలోని సంచిలో గుర్తించిన నిఘా విభాగం



**తాండూరు జులై 24 ప్రజా జ్యోతి :-** తాండూరు రైల్వే స్టేషన్లో నుంచి రైలు దిగి వస్తున్న ఓ వ్యక్తి సంచిలో ఉన్న పది కిలోల గంజాయిని పట్టణ పోలీసులు పట్టుకున్నట్లు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ ఒక్క ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శుక్రవారం రోజు మధ్యాహ్నం అందాజా రెండు గంటల సమయంలో రైల్వే స్టేషన్ నందు రెక్కి నిర్వహిస్తుండగా అప్పుడే ఓ ట్రైన్ నుంచి దిగిన ఓ మైనర్ బాలుడు చేతిలో బట్టతో తయారీ చేసిన చేతి సంచిని పట్టుకొని వస్తుండగా అనుమానాస్పదంగా భావించి తనిఖీ చేయగా అందులో సుమారు 10 కిలోల గంజాయి లభించినదని చెప్పారు. అట్టి గంజాయిని కల్గిన సంచిని స్వాధీన చేసుకుని తాండూరు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగిందన్నారు. అక్రమంగా గంజాయిని తరలిస్తున్న మైనర్ బాలుడిపై కేసు నమోదు చేసుకొని రిమాండ్కు తరలించడం జరిగిందని చెప్పారు. బాలుడికి గంజాయి బ్యాగు ఎక్కడినుండి తీసుకువచ్చింది అనే దాని పైన విచారణ చేస్తున్నట్టు చెప్పారు.

# తాండూరు పట్టణంలో ఫోక్సో కేసు నమోదు

-ఇద్దరు మైనర్ల ప్రేమ ముసుగులో గర్భం దాల్చిన మైనర్ బాలిక

-వివరాలు వెల్లడించిన పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ గౌడ్



**తాండూరు జులై 24 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణం లో మరో పోక్సో కేసు నమోదు అయినట్లు తాండూరు పట్టణ సర్కిల్ ఇన్స్పెక్టర్ పరమేష్ గౌడ్ ఒక ప్రకటనలో వెల్లడించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తాండూరు పట్టణానికి చెందిన ఇద్దరు మైనర్లు ప్రేమ వ్యవహారం కొనసాగించారు. తీరా కొన్నాళ్ళకు ఆ బాలికల గర్భం దాల్చినట్లు గుర్తించిన కుటుంబ సభ్యులలో బాలిక తల్లి పట్టణ పోలీసులను ఆశ్రయించిందని సీఐ వెల్లడించారు. తాండూరు పట్టణంలోని ఓ ప్రాంతానికి చెందిన మైనర్ బాలుడు అదే ప్రాంతానికి చెందిన మైనర్ బాలికను కొన్నాళ్ళు గ ప్రేమిస్తున్నాడు. ప్రేమ ముసుగులో బాలుడు బాలికపై లైంగిక దాడికి పాల్పడటంతో బాలిక గర్భం దాల్చింది.ఇట్టి విషయం బాలిక ఇంట్లో తెలియడం తో ఆ బాలుడితో వివాహానికి బాలిక చెప్పిన తల్లి నిరాకరించిందని చెప్పారు. దీంతో బాలిక ఆత్మహత్యాయత్నానికి పాల్పడంతో గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స నిమిత్తం తాండూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులకు అనుమానం రావడంతో వైద్య పరీక్షలు చేయగా బాలిక 4నెలల గర్భవతి అని తేలింది. జరిగిన ఘటనపై బాలిక తల్లి తాండూరు పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు మైనర్ బాలుడిపై ఫోక్సో కేసు నమోదు చేసి రిమాండుకు తరలించినట్లు సీఐ పరమేశ్వర్ గౌడ్ తెలిపారు.

# బాకారం గ్రామంలో ఎస్ ఆర్ ఐ ప్రక్రియను పరిశీలించిన ఉప తహసీల్దార్ జంగయ్య




**మొయినాబాద్, జులై 24 (ప్రజా జ్యోతి)** ప్రత్యేక ఓటరు జాబితా సవరణ ఎస్ ఆర్ ఐ ప్రక్రియలో భాగంగా మొయినాబాద్ మండలంలోని బాకారం జాగీర్ గ్రామాన్ని మండల ఉప తహసీల్దార్ జంగయ్య సందర్శించి జరుగుతున్న పనులను క్షుణ్ణంగా పరిశీలించారు. ఇంటింటి సర్వే, ఓటరు వివరాల సేకరణ, దరఖాస్తుల పరిశీలన, నమోదు ప్రక్రియ తదితర అంశాలపై సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది చేపడుతున్న విధానాన్ని పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. ఎస్ ఆర్ ఐ ప్రక్రియను నిర్ణీత గడువులో నిబంధనలకు అనుగుణంగా పూర్తి చేసినందుకు సంబంధిత సిబ్బందిని ఉప తహసీల్దార్ అభినందించారు. సమయపాలనతో పాటు బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించినందుకు బి ఎల్ ఓ లు,బి ఎల్ ఏ లు, సూపర్వైజర్లకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఇదే విధంగా మిగిలిన ప్రక్రియను కూడా పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్, జీపీవో రాజు తదితర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ సజావుగా కొనసాగుతున్నట్లు అధికారులు తెలిపారు.

# ప్రెస్ క్లబ్ సభ్యులకు నిమ్స్ లో మాస్టర్ హెల్త్ చెకప్



హైదరాబాద్ తెలంగాణ వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశాల మేరకు శుక్రవారం నాడు నిమ్స్ లో ప్రెస్ క్లబ్ సభ్యులకు మాస్టర్ చెకప్ ప్రత్యేక శిబిరాన్ని నిమ్స్ డైరెక్టర్ రాహుల్ దేవరాజ్ పరిరక్షణలో డీన్ సీనియర్ ప్రొఫెసర్ చంద్రశేఖర్, సీనియర్ ప్రొఫెసర్ పరంజ్యోతి, అసిస్టెంట్ రిజిస్టర్ డాక్టర్ చరణ్ రాజులు ప్రారంభించారు. జర్నలిస్టులో వారి కుటుంబ సభ్యులకు ఈ మాస్టర్ హెల్త్ చెకప్ శిబిరం ఎంతగానో ఉపకరిస్తుందని ప్రెస్ క్లబ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్. విజయకుమార్ రెడ్డి, రమేష్ వరికుప్పల అన్నారు.

ఈ వైద్య శిబిర ప్రారంభోత్సవ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షులు ఏ .రాజేష్, అరుణ అత్తలూరి, జాయింట్ సెక్రెటరీ చిలుకూరి హరిప్రసాద్, కోశాధికారి రమేష్ వైట్ల, ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు ఎన్. శ్రీనివాస్ రెడ్డి, వనం నాగరాజు, అశోక్ దయ్యాల, రచన ముడుంబై, నిమ్స్ పి .ఆర్. ఓ .సత్యం గౌడ్ సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డు ఉన్న సభ్యులందరికీ ఈ మాస్టర్ హెల్త్ చెకప్ చేయడం జరుగుతుందని నిమ్స్ వైద్యాధికారులు వెల్లడించారు. ప్రెస్ క్లబ్ నమోదు చేసుకున్న సభ్యులకు మాత్రమే ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయడం జరుగుతుందని ప్రెస్ క్లబ్ కార్యవర్గం వెల్లడించింది.

# ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు




**బోయినపల్లి, జూలై 24.(ప్రజా జ్యోతి):** తెలంగాణ మాజీ ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కి జన్మదిన సందర్భంగా కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధిలోని వార్డ్ – 5 వాల్మీకి నగర్లోని ప్రభుత్వ పాఠశాలల్లో "గిఫ్ట్ ఏ స్మైల్" భాగంగా టీఎస్ బీసీఎల్ మాజీ చైర్మన్ గజ్జెలనాగేష్ ఆధ్వర్యంలో విద్యార్థులకు మధ్యాహ్న భోజనాలకు గిన్నెలు, గ్లాసులు అందచేశారు. గజ్జెలనగేష్ మాట్లాడుతూ సేవపేరిట నిరుపేద విద్యార్థులకు సహాయం కార్యక్రమాలు చేయడం ఎంతో సంతోషకరం, ప్రజాసేవలో మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో, సంతోషంగా ఉండాలని మనసారా ఆకాంక్షించారు . ఈ కార్యక్రమంలో రావుల సతీష్, జంగిలి రాజు, దయ్యాల యాదగిరి, రాజశేఖర్, శ్యామ్, చంద్ర, లక్కీ, సాయి, మన్యం, వెంకటప్ప తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై బిజెపి దాడులు దారుణం

-నీట్ పేపర్ లీకేజ్ వాస్తవాలను ప్రశ్నించడం తప్పేనా

-ఢిల్లీ ఘటనపై తీవ్రంగా ఖండించిన టిఆర్ఎస్




**తాండూరు జులై 24 ప్రజా జ్యోతి:-** కేంద్రంలోని బీజేపీ సర్కార్ తప్పిదాలను ఎత్తి చూపినందుకు విద్యార్థులపై దాడులు చేయడం దారుణమని టిఆర్ఎస్ ( తెలంగాణ రక్షణ సేన ) పార్టీ తాండూరు ఇన్చార్జి యాదయ్య విమర్శించారు. శుక్రవారం రోజు తాండూరు పట్టణంలో టిఆర్ఎస్ పార్టీ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ పార్టీ ( తెలంగాణ రక్షణ సేన )తాండూర్ పట్టణ ఇన్చార్జి యాదయ్య మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా విద్యార్థులు ఎంతో కష్టపడి చదివిన చదువును వృధా చేసే విధంగా కేంద్రంలోని సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరించి నీట్ పరీక్ష పేపర్లను లీకేజ్ చేసి విద్యార్థుల బంగారు భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన బిజెపి సర్కార్కు తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. నీట్ పరీక్ష లీకేజీ పై ప్రశ్నించిన విద్యార్థి సంఘాలపై ఢిల్లీ పోలీసులచె దాడులు చేయించడం దారుణం అన్నారు. విద్యార్థులు తలుచుకుంటే ప్రభుత్వాలు కూలిపోతాయనేది గుర్తించుకోవాలని హెచ్చరించారు . ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల విద్యార్థులు, తదితరులు ఉన్నారు.

# డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి మాతృవియోగం



**చేవెళ్ల జూలై 24(ప్రజా జ్యోతి):** శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డికి మాతృవియోగం కలిగింది. ఆయన తల్లి పట్నం రుక్కమ్మ (95) గత కొద్ది రోజులుగా అస్వస్థతతో హైదరాబాద్లోని నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం సాయంత్రం 7.45 గంటలకు తుదిశ్వాస విడిచారు. రుక్కమ్మకు ముగ్గురు కుమారులు స్వర్గీయ పట్నం రాజేందర్ రెడ్డి, డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి, కుమార్తె పుల్ల నర్మదా రెడ్డి ఉన్నారు. ఆమె స్వర్గీయ మాజీ హోంమంత్రి పీ. ఇంద్రారెడ్డికి సోదరి కాగా, షాబాద్ మాజీ జెడ్పీటీసీ పట్నం అవినాష్ రెడ్డికి నానమ్మ. రుక్కమ్మ అంత్యక్రియలు శనివారం ఆమె స్వగ్రామమైన చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం గొల్లూరుగూడలో నిర్వహించనున్నారు. ఆమె అస్వస్థత విషయం తెలుసుకున్న మాజీ మంత్రులు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, హరీశ్ రావు, మాజీ స్పీకర్ మధుసూదనాచారి, రంగారెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్పర్సన్ సునీతా రెడ్డి తదితరులు ఆస్పత్రికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

# హస్మత్‌పేట్‌లో షీల్డ్ లిఫ్టింగ్ పనులను పరిశీలించిన మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్ పల్లి, జూలై 24.(ప్రజా జ్యోతి):** హస్మత్‌పేట్ డివిజన్ పరిధిలోని ముస్లిం బస్తీలో కొనసాగుతున్న షీల్డ్ లిఫ్టింగ్ పనులను ఓల్డ్ బోయిన్‌పల్లి మాజీ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ శుక్రవారం పరిశీలించారు.పనులు జరుగుతున్న ప్రాంతాన్ని సందర్శించిన ఆయన స్థానికులతో మాట్లాడి పనుల పురోగతి, ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పనులను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు.అలాగే నిర్మాణ పనుల్లో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యం ఇవ్వాలని, పూర్తయ్యాక స్థానికులకు మెరుగైన సౌకర్యాలు అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.ఈ సందర్భంగా స్థానిక ప్రజలు తమ సమస్యలను మాజీ కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తానని ముద్దం నరసింహ యాదవ్ హామీ ఇచ్చారు.

# తిరుమలగిరిలో ఎస్ఐఆర్ ప్రక్రియను సమీక్షించిన ఎమ్మెల్యే శ్రీగణేష్

. 18 ఏళ్లు నిండిన వారంతా ఓటు నమోదు చేసుకోవాలని పిలుపు




**బోయిన్ పల్లి, జూలై 24.(ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ నియోజకవర్గంలోని వార్డు--7, తిరుమలగిరి చిన్నమ్మ తోటలో కొనసాగుతున్న స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ శుక్రవారం పరిశీలించి, బూత్ లెవల్ ఆఫీసర్లు , బూత్ లెవల్ ఏజెంట్లు తో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలు, సవాళ్లను తెలుసుకుని పలు సూచనలు చేశారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించాలని బీఎల్ఓలకు సూచించారు.అనంతరం ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ, 18 సంవత్సరాలు నిండిన ప్రతి అర్హుడూ ఓటు హక్కు కోసం తప్పనిసరిగా దరఖాస్తు చేసుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు. నిర్లక్ష్యం చేస్తే ఓటు జాబితాలో పేరు లేకుండా పోయే అవకాశం ఉంటుందని, ప్రతి ఒక్కరూ తమ వివరాలను పరిశీలించి అవసరమైన మార్పులు, చేర్పులు చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వార్డు--7 ఎస్ఐఆర్ కోఆర్డినేటర్, డివిజన్ కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఓలు, బీఎల్ఏలు తదితరులు పాల్గొన్నారు.

# పేపర్ లిక్ పై విద్యార్థి సంఘాల అగ్రహం తలకొండపల్లిలో బంద్ విజయవంతం

**తలకొండపల్లి,జూలై 24 (ప్రజాజ్యోతి)** విద్యార్థి సంఘాల పిలుపు మేరకు శుక్రవారం తలకొండపల్లి మండలంలోని అన్ని పాఠశాలల యజమాన్యాలు బంద్ పాటించారు.ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద నీట్ ప్రశ్నపత్రం లీక్ వ్యవహారంలో విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారనే వార్తలతో విద్యార్థి సంఘాలు ఆందోళనకు దిగాయి.మృతుల కుటుంబాలకు నష్టపరిహారం ఇవ్వాలని,పేపర్ లీక్ కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ధర్నాలు నిర్వహించడం జరిగింది.ఈ నేపథ్యంలో ధర్నా చేయడం రాజ్యాంగం కల్పించిన హక్కు అయినప్పటికీ,కేంద్ర ప్రభుత్వం విద్యార్థులపై పోలీసులతో లాఠీచార్జ్ చేయించిందని ఆరోపణలు వచ్చాయి.ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలు అయ్యాయి.ఈ సంఘటనకు నిరసనగా దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు మద్దతు తెలిపి బందు పాటించాయి.తలకొండపల్లి మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు,ప్రైవేట్ పాఠశాలలు సంపూర్ణ బందును పాటించి మద్దతు తెలిపారు.

# పరిగి నియోజకవర్గంలో 76.20 శాతానికి చేరిన ఈఎఫ్‌ల డిజిటలైజేషన్

**2.76 లక్షల ఓటర్లలో 2.10 లక్షల ఈఎఫ్‌లు డిజిటలైజ్ -- పర్యవేక్షకుల వారీగా పురోగతిని సమీక్షించిన ఎన్నికల యంత్రాంగం**

**పరిగి, జూలై 24 (ప్రజాజ్యోతి):** పరిగి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఎన్యూమరేషన్ ఫాం(ఈఎఫ్) డిజిటలైజేషన్ ప్రక్రియ వేగంగా కొనసాగుతోంది. నియోజకవర్గంలోని మొత్తం 2,76,260 మంది ఓటర్లకు సంబంధించిన ఈఎఫ్‌లు పూర్తిస్థాయిలో పంపిణీ చేయగా, ఇప్పటివరకు 2,10,517 ఈఎఫ్‌లు డిజిటలైజ్ చేయబడి 76.20 శాతం పురోగతి నమోదైంది. మండలాల వారీగా పరిశీలిస్తే దోమ మండలంలో 44,813 ఈఎఫ్‌లలో 34,686 డిజిటలైజ్ చేయబడి 77.40 శాతం పురోగతి నమోదైంది. గండీడ్ మండలంలో 32,558 ఈఎఫ్‌లలో 24,309 డిజిటలైజ్ చేయబడి 74.66 శాతం, మహమ్మదాబాద్ మండలంలో 31,721 ఈఎఫ్‌లలో 22,820 డిజిటలైజ్ చేయబడి 71.94 శాతం పురోగతి నమోదైంది.
కుల్కచర్ల మండలంలో 38,786 ఈఎఫ్‌లలో 30,289 డిజిటలైజ్ చేయబడి 78.09 శాతం, చౌడాపూర్ మండలంలో 25,430 ఈఎఫ్‌లలో 19,789 డిజిటలైజ్ చేయబడి 77.82 శాతం పురోగతి సాధించారు. పరిగి మండలంలో మొత్తం 58,815 ఈఎఫ్‌లలో 45,118 డిజిటలైజ్ చేయబడి 76.71 శాతం నమోదు కాగా, పూడూర్ మండలంలో 44,137 ఈఎఫ్‌లలో 33,506 డిజిటలైజ్ చేయబడి 75.91 శాతం పురోగతి నమోదైంది. పర్యవేక్షకుల వారీగా పరిశీలిస్తే పరిగి మండలానికి చెందిన నరేష్ పర్యవేక్షణలోని పోలింగ్ కేంద్రాల్లో 86.62 శాతం డిజిటలైజేషన్‌తో అత్యధిక పురోగతి నమోదైంది. అలాగే కె.ఎన్. రమేష్ పర్యవేక్షణలో 85.71 శాతం, రమేష్ పర్యవేక్షణలో 84.58 శాతం, బేతి సత్యమ్మ పర్యవేక్షణలో 82.58 శాతం, పండుగల దివ్య పర్యవేక్షణలో 82.36 శాతం



పురోగతి నమోదైంది. అధికారులు నిర్దేశించిన గడువులోగా మిగిలిన ఈఎఫ్‌ల డిజిటలైజేషన్ పూర్తి చేయాలని బీఎల్‌ఓలు, పర్యవేక్షకులకు సూచించినట్లు సమాచారం. ఓటరు జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఎన్నికల సిబ్బంది క్షేత్రస్థాయిలో విస్తృతంగా పనిచేస్తున్నారు.

# చిలుక వాగును కబ్జా చేసింది ఎవరో ప్రజలే నిర్ణయిస్తారు

**13వ వార్డు అభివృద్ధికి అడ్డుపడుతున్నారు**
**కాలువకు అడ్డుగా నిర్మాణం చేసింది కూడా మీ నాయకుడే**
**డాక్టర్ గాయత్రి చేసిన దుష్ప్రచారం అంతా అబద్ధం**
**కావాలనే నన్ను బదునాం చేస్తున్నారు**
**కాంగ్రెస్ ప్రభుత్వం పై విమర్శలు కురిపించిన మాజీ కౌన్సిలర్ వరాల శ్రీనివాస్ రెడ్డి**

**తాండూరు జులై 24 ప్రజా జ్యోతి :-** తాండూరు పట్టణ శివారు నుండి పట్టణం నడిబొడ్డు నుండి ప్రవహిస్తున్న చిలుక వాగు కాలువను ఎవరు కబ్జా చేశారు పరిశీలిస్తే అదే బయట పడుతుందని 13వ వార్డు మాజీ కౌన్సిలర్ వరల శ్రీనివాస్ రెడ్డి సవాలు చేశారు. కావాలని నన్ను ప్రజల్లో చులకన చేసే విధంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. చిలక వాగు



కాలువ పైన మీ పార్టీ నాయకుడే మురళీకృష్ణ గౌడ్ కబ్జా చేసి నిర్మించిన భవనాన్ని చూడలేదా అంటూ గుర్తు చేశారు. తాను కౌన్సిలర్ గా ఉన్న సమయంలో తన సొంత డబ్బులతోనే కాలువ మరమ్మత్తు పనులు కూడా చేశానని చెప్పారు. ప్రస్తుతం రోడ్లు మురుగు కాలువలు అధ్వానంగా మారిన కావాలని కక్షపూరితమైన రాజకీయం చేస్తున్నారని దీనికి తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి కూడా వత్తాసు పలుకుతున్నట్లు విమర్శించారు. తాండూరు ఎమ్మెల్యేగా ఉన్న మనోహర్ రెడ్డి



తాండూరు అభివృద్ధి కోసం కృషి చేయాల్సింది పోయి వార్డుల పైన కక్ష సాధింపు రాజకీయాలు చేయడం తగదన్నారు. చిలుక వాగు పరివాహక ప్రాంతం వద్ద ఉన్న సర్వే నంబర్ 90 లో ని పట్టా భూమిని వరల శ్రీనివాస్ రెడ్డి కబ్జా చేశారని భూమి పట్టాదారు అయిన డాక్టర్ గాయత్రి చేసిన ఆరోపణలు నిజమని నిరూపిస్తే కబ్జా నుండి తప్పుకుంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, పలువురు యువకులు ఉన్నారు.

# రైతులలకు ప్రత్యామ్నాయ పంటల అవగాహన కార్యక్రమం

**దౌల్తాబాద్ జులై 24(ప్రజాజ్యోతి):** ఎల్‌నినో ప్రభావం కారణంగా ప్రస్తుత వానాకాలంలో వర్షపాతం లోపించే అవకాశం ఉన్న నేపథ్యంలో దౌల్తాబాద్ మండలంలోని రైతులకు దౌల్తాబాద్ గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచి బత్తుల శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన ప్రత్యామ్నాయ పంటల అవగాహన కార్యక్రమం నిర్వహించరు. ఈ సందర్భంగా కొడంగల్ డివిజన్ సహాయ సంచాలకులు బి వెంకటేశం మాట్లాడుతూ రైతులకు ప్రస్తుత వర్షపాత పరిస్థితులు, నీటిపారుదల వనరుల లభ్యత, బోర్‌వెల్ నీటి పరిస్థితిపై సమగ్ర అవగాహన కల్పించారు. తగినంత నీటి వనరులు ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత మాత్రమే పంటల విత్తనాలు వేయాలని సూచించారు. ప్రస్తుతము దౌల్తాబాద్ మండలం 49% డిఫెసిట్ రైన్ఫల్ ఉందని రైతులకు తెలియజేశారు.
అదేవిధంగా, తగినంత వర్షపాతం లేదా నీటిపారుదల సౌకర్యం అందుబాటులో లేని పరిస్థితుల్లో పంటలు విత్తకుండా



ఉండాలని రైతులకు స్పష్టంగా సూచించారు. ఒకవేళ రైతులు తప్పనిసరిగా సాగు చేయాలనుకుంటే, తక్కువ నీటితో సాగు చేయగల మెట్ట పంటలను ఎంపిక చేసుకోవాలని, నీటి వినియోగాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని వ్యవసాయ అధికారులు సూచించారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం గమనిస్తూ, వ్యవసాయ శాఖ సూచనలకు అనుగుణంగా సాగు నిర్ణయాలు తీసుకోవడం ద్వారా నష్టాలను నివారించవచ్చని



అధికారులు తెలిపారు. ఉద్యాన అధికారి సురేంద్రనాథ్ మాట్లాడుతూ ఆయిల్ పాం పంట ప్రోత్సహించాలని, కూరగాయల పంటలను వేసుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో బోడి వెంకట్ రెడ్డి , సావిత్రమ్మ ఆశప్ప తదితర రైతులు మండల వ్యవసాయ అధికారి జి. తులసి, ఏఈ ఓ లు వైష్ణవి, జ్యోతి, నిఖిల్, లోకేష్, వినోద్ హెచ్ ఓ ఈ బాబ్య, ఆయిలపామ్ ఫీల్డ్ అసిస్టెంట్ మల్లికార్జున్ పాల్గొన్నారు.

# భారతదేశంలో తొలిసారిగా 'ఎల్ఎఫ్ ఎక్స్‌పర్ట్ వర్క్‌షాప్'గా తాండూర్ పట్టణంలోనే సంతోష్ ఆటోవర్క్స్‌కు గుర్తింపు

**యా లాల్ జూలై 24 । ప్రజా జ్యోతి** వికారాబాద్ జిల్లా తాండూర్ పట్టణంలోని కొకట్ రోడ్డులో ఉన్న సంతోష్ ఆటోవర్క్స్ ఆటోమొబైల్ సేవల రంగంలో మరో అరుదైన ఘనతను సొంతం చేసుకుంది. అంతర్జాతీయ లూబ్రికెంట్స్ తయారీ సంస్థ ఎల్ఎఫ్ తమ అత్యున్నత ప్రమాణాలను గుర్తిస్తూ లి'ఎల్ఎఫ్ ఎక్స్‌పర్ట్ వర్క్‌షాప్'లిగా సంతోష్ ఆటోవర్క్స్‌కు అధికారిక గుర్తింపు పత్రాన్ని ప్రదానం చేసింది. ఈ సందర్భంగా సంస్థ ప్రతినిధులు సంతోష్ ఆటోవర్క్స్‌కు సర్టిఫికేట్ ఆఫ్ ఆథరైజేషన్ అందజేయడంతో పాటు ప్రత్యేక స్మారక అవార్డును కూడా ప్రదానం చేశారు. వాహనాల మరమ్మతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యమైన సేవలు, వినియోగదారుల విశ్వాసం, సేవా ప్రమాణాలను పరిగణనలోకి తీసుకొని ఈ గుర్తింపును అందజేసినట్లు సంస్థ ప్రతినిధులు తెలిపారు.
అలాగే "ఇండియాస్ ఫస్ట్ వర్క్‌షాప్ -- సంతోష్ ఆటోవర్క్స్" పేరుతో ప్రత్యేక ట్రోఫీని అందజేయడం విశేషం. ఈ గుర్తింపు తాండూర్ పట్టణానికే గర్వకారణమని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా సంతోష్ ఆటోవర్క్స్ నిర్వాహకులు మాట్లాడుతూ, వినియోగదారులకు నాణ్యమైన, విశ్వసనీయమైన సేవలను అందించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఎల్ఎఫ్ సంస్థ నుంచి లభించిన ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచిందని, భవిష్యత్తులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో మరింత మెరుగైన సేవలు అందిస్తామని పేర్కొన్నారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు, వాహన యజమానులు, ఆటోమొబైల్ రంగానికి చెందిన పలువురు పాల్గొని సంతోష్ ఆటోవర్క్స్ యాజమాన్యాన్ని అభినందించారు. అయిల్ డీలర్ రాజు మాల్ రెడ్డి, శ్రీ సాయిరాం ఆటోమొబైల్స్ తాండూర్ టూవీలర్ అసోసియేషన్ ఇంతియాజ్ భాయ్ పాల్గొన్నరు ఈఎల్ఎఫ్ సంస్థ ప్రతినిధులు: శ్రీ ప్రమోద్ వాసుదేవన్ భారత విభాగ












ఉపాధ్యక్షులు (వైస్ ప్రెసిడెంట్ ఇండియా) శ్రీ సంజయ్ ఢక్కల్ సహాయ ఉపాధ్యక్షులు (ఏవీపీ)శ్రీ చిరాగ్ మెహతా ప్రాంతీయ మేనేజర్ శ్రీ దిగంత్ ఠక్కర్ సీనియర్ మేనేజర్ శ్రీ శేఖర్ తెలంగాణ రాష్ట్ర మేనేజర్

## ఘనంగా 'మనం' రిపోర్టర్ యాదయ్య జన్మదిన వేడుకలు

చేవెళ్ల, జూలై 24(ప్రజా జ్యోతి):చేవెళ్ల మండల 'మనం' రిపోర్టర్ మాచన్‌పల్లి యాదయ్య జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చేవెళ్ల పీఏసీఎస్ చైర్మన్ దేవర వెంకట్ రెడ్డి, డీసీసీ మాజీ ఉపాధ్యక్షుడు ఆగిరెడ్డి, మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షుడు మధుసూదన్ గుప్తా, కౌన్సిలర్ మద్దెల శ్రీనివాస్ యాదయ్యను



శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యాదయ్య పాత్రికేయ రంగంలో నిష్పక్షపాతంగా వార్తలను ప్రజలకు చేరవేస్తూ మంచి గుర్తింపు పొందారని కొనియాడారు. ఆయురారోగ్యాలతో, మరిన్ని విజయాలు సాధిస్తూ ప్రజాసేవలో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను ఆనందంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంతారం సర్పంచ్ జుట్టు రామస్వామి, తలారం దుద్దాగు ఉప సర్పంచ్ నవాజ్ , మాజీ సొసైటీ డైరెక్టర్ దామోదర్ రెడ్డి కమిటీ, పాత్రికేయులు తదితరులు

## బోయిన్‌పల్లిలో ఘనంగా కేటీఆర్ 50వ జన్మదిన వేడుకలు

**భారీ కేక్ కట్ చేసిన మాజీ మంత్రి మల్లారెడ్డి**

**బోయిన్ పల్లి, జూలై 24.(ప్రజాజ్యోతి):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు 50వ జన్మదిన వేడుకలను బోయిన్‌పల్లిలోని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి భారీ కేక్ కట్ చేసి



కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల ఆశీస్సులతో ఆయన మరింత ఉన్నత స్థానాలకు చేరుకుని రాష్ట్ర ప్రజలకు మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కేటీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ భాస్కర్ యాదవ్, బీఆర్ఎస్ నాయకులు నవీన్ రెడ్డి, సందీప్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో వ్యాయామ విద్యను బలోపేతం చేయాలి

**పీడీ, పీఈటీ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాబేర్**

**యాచారం, జులై 24 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ బడుల్లో, వ్యాయామ విద్యను బలోపేతం చేయాలని పీడీ, పీఈటీ ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ సాబేర్ అన్నారు. పీడీ, పీఈటీల సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్



నవీన్ నికోలస్, అడిషనల్ డైరెక్టర్ సత్యనారాయణ రెడ్డిని మర్యాద.పూర్వకంగా కలసి సన్మానించి ఆ సంఘం డైరీని అందజేశారు. జిఓ నం.10 రద్దుచేస్తూ జి ఓ నం 79 పునరుద్ధరించాలన్నారు. ఎంపీఈడి అర్హత కలిగిన ఫిజికల్ డైరెక్టర్లకు వెంటనే జూనియర్ కళాశాలల ప్రమోషన్లు ఇవ్వాలన్నారు. అవసరమైన ప్రభుత్వ బడుల్లో ఉపాధి హామీ నిధులతో క్రీడా మైదానాల చదునుకు చర్యలు తీసుకోవాలని కోరారు. 2017-18 సంవత్సరం నుండి పెండింగ్ లో ఉన్న ఎస్జీఫ్ బకాయిలను వెంటనే చెల్లించడంతో పాటు 2026-27 లో నిర్వహించబోయే ఎస్జీఫ్ క్రీడలకు ముందస్తుగా నిధులు విడుదల చేయడంతో పాటు అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు.ం

## చెంగోల్‌లో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రజల్లో చెరగని ముద్ర వేసిన కేటీఆర్**
**రానున్నది బిఆర్ఎస్ ప్రభుత్వమే**
**బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు జి రాకేష్ గౌడ్**





**తాండూరు జులై 24 ప్రజా జ్యోతి:-** తాండూరు మండలం చెంగోల్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్( కేటీఆర్)తార క రామారావు జన్మదినాన్ని పురస్కరించుకొని యువ నాయకుడు రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ తాండూరు మండల ప్రధాన కార్యదర్శి జి రాకేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బర్త్ డే వేడుకలలో పలువురు యువకులు, గ్రామ పెద్దల సమక్షంలో కేక్ కట్ చేసి మాజీ మంత్రికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రాకేష్ గౌడ్ మాట్లాడుతూ గతంలో మంత్రిగా పనిచేసిన కేటీఆర్ పాలనలో చెరగని ముద్ర వేశారని గుర్తు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో మంది అభిమానులను సంపాదించుకున్న కేటీఆర్ జన్మదిన వేడుకలు మా అందరి మధ్యన జరుపుకోవడం సంతోషకరంగా ఉందన్నారు. రానున్న ఎన్నికలలో రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రానుందని దీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్దలు నారాయణ రెడ్డి,స్థానిక యువకులు రఘు,రవి నరేష్, రాజు,సురేష్, బీఆర్ఎస్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ స్కూల్ బ్రేక్ ఫాస్ట్ ప్రోగ్రాంకు ఫార్మా దిగ్గజాల సిఎస్ఆర్ సహకారం







**శేరిలింగంపల్లి, జూలై 24 (ప్రజాజ్యోతి):** విద్య పిల్లల పోషక ఆహారాన్ని మెరుగుపరిచే దిశగా ఒక అద్భుతమైన అడుగు హరే కృష్ణ మూవ్ మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ప్రముఖ సంస్థలైన దివిస్ ల్యాబో రిటరిస్ లిమిటెడ్ అరబిందో ఫార్మా లిమిటెడ్ తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. ఇందులో భాగంగా చౌటుప్పల్, సంగారెడ్డి లలో ఆధునిక సెంట్రల్ లైడ్జ్ కమ్యూనిటీ కిచెన్ లను ఏర్పాటు చేయడంతో పాటు కోడంగల్ లోని కిచెన్ను ఆధునికరించనున్నారు. తెలంగాణ ప్రభుత్వం పాఠశాలలలో ఆకలిని నివారించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతిరోజు ప్రభుత్వ పాఠశాల పిల్లలకు పరిశుభ్రమైన పోషక ఆహారాలతో పాటు బ్రేక్ ఫాస్ట్ అందిస్తుంది. ఆ దిశగా ఈ కార్యక్రమం ఒక ముఖ్యమైన మైలురాయిగా నిలుస్తుంది. చౌటుప్పల్ లో ఆధునిక గ్రీన్ ఫీల్డ్ సెంట్రల్ లైట్స్ కిచెన్ ఏర్పాటు కోసం దివస్ లేబరేటరీ లిమిటెడ్ రూ 12.18 కోట్ల విరాళాన్ని అందిస్తూ హెచ్ కె ఎం చారిటబుల్దే ఫౌంషన్ కు మద్దతుగా నిలిచింది. ఈ కిచెన్ ద్వారా యాదాద్రి, భువనగిరి, నల్గొండ, జిల్లాలలోని 31 మండలాలలో ఉన్న 1,234 పాఠశాలలు జూనియర్ కాలేజీలకు చెందిన 60,000 మంది పిల్లలకు పౌష్టికాహారంతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందిస్తుంది. దశలవారీగా తమ కార్యకలాపాలను సాగిస్తున్న ప్రాంతాలలోని ప్రజలకు దివస్ ఈ విధంగా నాణ్యమైన పోషక ఆహారాన్ని చేరవేస్తుంది. రూ. 10 కోట్ల విరాళంతో అరబిందో ఫార్మా లిమిటెడ్ సంగారెడ్డిలో ఒక నూతన బ్రౌన్ ఫీల్డ్ సెంట్ర లైడ్జ్ కిచెన్ ను అలాగే కొడంగల్ లోని సెంట్రల్ లైట్స్ కిచెన్ ఆధునీకరణ ను స్పాన్సర్ చేస్తుంది. దీని ద్వారా సంగారెడ్డి, వికారాబాద్, నారాయణపేట మహబూబ్నగర్ జిల్లాలలో ని 43 మండలాల్లో వ్యాపించి ఉన్న1, 264 పాఠశాలలు జూనియర్ కాలేజీ పిల్లలకు బ్రేక్ ఫాస్ట్ అందిస్తుంది. నేడు జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో మధుబాబు వైట్ ప్రెసిడెంట్ దివిస్ లేబరేటరీ లిమిటెడ్ పి శరత్ చంద్ర రెడ్డి డైరెక్టర్ అరబిందో ఫార్మా లిమిటెడ్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ ఎస్ సదానంద రెడ్డి డైరెక్టర్ సి ఎస్ ఆర్ అరబిందో ఫార్మా ఫౌండేషన్ కె నిత్య నందా రెడ్డి వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ అరబిందో ఫార్మా లిమిటెడ్ కలిసి చెక్కులను హెచ్ కె ఎం చారిటబుల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ శ్రీమాన్ సత్య గౌరచంద్రదాస స్వామికి అందజేశారు.

# లింక్డిన్‌లో వైజాగ్ టాప్



**విశాఖపట్టణం :** ఆంధ్రప్రదేశ్‌లో లెక్కలు మారుతున్నాయి.. రాష్ట్రానికి కంపెనీల రాకతో యువతకు ఉద్యోగ అవకాశాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా విశాఖపట్నానికి ఐటీ కంపెనీలతో పాటుగా డేటా సెంటర్లు, పరిశ్రమలు రావడంతో అక్కడ ఉద్యోగ అవకాశాలు పెరిగాయి. దేశవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్న నగరాల్లో విశాఖపట్నం టాప్‌లో నిలిచింది. మొన్నటి వరకు 3వ స్థానంలో ఉన్న విజయవాడ 10వ స్థానానికి పడిపోయింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొచ్చి యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంపై ఫోకస్ పెట్టింది. జిల్లాల వారీగా పరిశ్రమలు, ఐటీ కంపెనీలను తీసుకొస్తోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు పెరుగుతు న్నాయి.. దేశవ్యాప్తంగా ఉద్యోగ అవకాశాలు వేగంగా పెరుగుతున్న నగరాల జాబితాలో ఏపీకి స్థానం దక్కింది. ప్రొఫెషనల్ నెట్‌వర్కింగ్ సర్వీస్ లింక్డిన్ సిటీస్ ఆన్ ది రైజ్ పేరుతో విడుదల చేసిన సెకండ్ ఎడిషన్ జాబితాలో విశాఖపట్నం మొదటి స్థానంలో నిలిచింది. లుధియానా రెండో స్థానం, సూరత్ మూడో స్థానం, వడోదర నాలుగో స్థానం, ప్రయాగ్‌రాజ్ ఐదో స్థానం, రాజ్‌కోట్ ఆరో స్థానం, జబల్‌పూర్ ఏడో స్థానం, రాంచీ ఎనిమిదో స్థానం, రాయ్‌పూర్ తొమ్మిదో స్థానం, విజయవాడ పదో స్థానంలో నిలిచాయి. అయితే గతంలో మూడో స్థానంలో నిలిచిన విజయవాడ ఈసారి పదో స్థానానికి పడిపోయింది.లింక్డిన్ న్యూస్, డేటా సైంటిస్టులు రూపొందించిన ఈ ర్యాంకింగ్‌లకు సంబంధించి.. ఉద్యోగ అవకాశాలు, నియామకాలు, టాలెంట్ మైగ్రేషన్ పెరుగుతున్న అభివృద్ధి చెందుతున్న నగరాలను గుర్తిస్తున్నారు. మార్చి 2024 నుంచి ఫిబ్రవరి 2026 మధ్య కాలంలో లక్షలాది లింక్డిన్ సభ్యుల ప్రొఫైల్‌లు, ఉద్యోగ ప్రకటనల నుంచి సేకరించిన డేటా ఆధారంగా ఈ ర్యాంకింగ్స్ రూపొందించారు. గూగుల్ ఏఐ హబ్, రిలయన్స్ డేటా సెంటర్ ప్రాజెక్ట్, ఇన్ఫోసిస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ విస్తరణలతో సహా భారీ స్థాయి పెట్టుబడుల కారణంగా విశాఖపట్నానికి టాప్ ప్లేస్ దక్కింది.అంతేకాదు విశాఖపట్నం లో ఐటీ సేవలు, ఫార్మా, టెక్నాలజీ రంగాలలో ఉద్యోగ అవకా శాలు లభిస్తున్నాయి. వీటిలో డాక్టర్ రెడ్డీస్ లాబొరేటరీస్, లారస్ ల్యాబ్స్, మిరాకిల్ సాఫ్ట్‌వేర్ సిస్టమ్స్ వంటి ప్రధాన సంస్థలు ఉన్నాయి. నగరంలోని ఉద్యోగాలలో 17.1 శాతం రిమోట్ పద్ధతిలో, 5.2 శాతం హైబ్రిడ్ పద్ధతిలో ఉన్నాయి. బలమైన జాబ్ మార్కెట్, ఉద్యోగుల సంఖ్య అధికంగా ఉన్న నగరాలను లింక్డిన్ గుర్తించింది. 10 నాన్ మెట్రో నగరాలకు ర్యాంకులు కేటాయించగా.. ఇక్కడ ప్రతి పోస్టుకు దరఖాస్తుదారుల సంఖ్య రెట్టింపు కంటే ఎక్కువగా ఉందని తేలింది. దేశంలో అభివృద్ధి చెందుతున్న నగరాలు ప్రత్యేంగా, ఆయా రంగాల్లో ఉపాధి అవకాశాలు సృష్టించుకుంటున్నట్లుగా తేలింది. విశాఖలో ఐటీతో పాటుగా ఫార్మా, తయారీ రంగం, డేటా సెంటర్లు, పోర్టు వంటివి కీలకంగా మారాయి. ఇక రెండో స్థానంలో నిలిచిన లుధియానాలో ఉక్కు, విమానయానం, ఆతిథ్య రంగాల్లో ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా దక్కుతున్నాయి. సూరత్ టెక్స్‌టైల్, వజ్రాలు, స్టార్టప్‌లు, రియల్ ఎస్టేట్ ద్వారా విస్తరిస్తోంది. వడోదరలో కెమికల్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, ఎంటర్‌ప్రైజ్ పెట్టుబడులు వస్తున్నాయి. విజయవాడలో కూడా ఐటీ, ఈ-గవర్నెన్స్ కంపెనీల నుంచి ఆసక్తి పెరుగుతోంది. ఈ 10 నగరాల్లోనూ తొలి మూడు నియామకాల్లో ఐటీ సేవలు, టెక్నాలజీ, కన్సల్టింగ్ సర్వీసులు ఉన్నాయి. మిగతా నగరాల్లో బ్యాంకింగ్, ఆర్థిక సేవలు ఉన్నాయని లింక్డిన్ చెబుతోంది.

## తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

**కరీంనగర్ :** కరీంనగర్ లోఎల్ నినో ప్రభావంతో జిల్లాలో ఎక్కడా తాగునీటి సమస్య తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా ఆదేశించారు. మిషన్ భగీరథతో పాటు ఇతర తాగునీటి సరఫరా వ్యవస్థల్లో ఎలాంటి అంతరాయం కలగకుండా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.శుక్రవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో నగరపాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, మిషన్ భగీరథ, పబ్లిక్ హెల్త్ అధికారులతో తాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరపాలక సంస్థలు, మున్సిపాలిటీల పరిధిలో రోజువారీ నీటి అవసరాలు, సరఫరా పరిస్థితులు, నీటి పొదుపు కోసం చేపడుతున్న చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఎక్కడైనా తాగునీటి పైపులైన్లకు లీకేజీలు ఏర్పడితే వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. వార్డుల వారీగా పనిచేస్తున్న బోర్లు, వినియోగంలో లేని బోర్లను గుర్తించి అవసరమైన మరమ్మతులు చేసి తిరిగి వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు.కార్పొరేషన్ పరిధిలోని కొత్తపల్లి-ఎలగందుల, బొమ్మకల్, విద్యారణ్యపురి, అలుగునూరు, చింతకుంట ప్రాంతాలతో పాటు ఇటీవల విలీనమైన గ్రామాల్లో తాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ పేర్కొన్నారు. అలాగే జమ్మికుంట, హుజురాబాద్, చొప్పదండి మున్సిపాలిటీలు, గంగాధర, గన్నేరువరం మండలాల్లో నీటి అవసరాలు, వినియోగం, సరఫరా పరిస్థితులను సమీక్షించారు.ఎల్ఎండీ రిజర్వాయర్‌లో నీటి నిల్వలను ప్రతిరోజూ పర్యవేక్షించాలని, డెడ్ స్టోరేజ్ పరిస్థితి ఏర్పడకముందే ప్రత్యామ్నాయ ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గన్నేరువరం మండలంలోని హనుమాజిపల్లి జంగంపల్లి ప్రాంతాల్లో నెలకొన్న తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని సూచించారు.

## గ్రేటర్ ఎన్నికలకు కోర్టు మోకాలడ్డూ

**హైదరాబాద్ :** గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల సన్నాహాల్లో మునిగి తేలుతున్న అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ఉన్నత న్యాయస్థానం ఊహించని షాక్ ఇచ్చింది. జీహెచ్ఎంసీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలపై హైకోర్టు తాత్కాలిక స్టే విధించడంతో అధికార వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేగింది. వార్డుల పునర్విభజన ప్రక్రియను చట్టబద్ధమైన నిబంధనల ప్రకారం పూర్తి చేసి, సరిహద్దులను శాస్త్రీయ పద్ధతిలో పునర్నిర్ణయించేంత వరకు ఎలాంటి ఎన్నికల ప్రక్రియను ముందుకు తీసుకెళ్లవద్దని రాష్ట్ర ప్రభుత్వంతో పాటు రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని ధర్మాసనం కఠినంగా ఆదేశించింది. రాజధాని నగరంపై పట్టు సాధిం చాలని భావిస్తున్న హస్తం పార్టీకి ఈ న్యాయపరమైన చిక్కు అతిపెద్ద రాజకీయ ఎదురుదెబ్బగా మారింది.ఈ వివాదానికి ప్రధాన మూలం ఇటీవల జీహెచ్ఎంసీ ఆదరాబాదరాగా చేపట్టిన వార్డుల విభజన ప్రక్రియలోని అవకతవకలే. మున్సిపల్ చట్టాల ప్రకారం ప్రతి వార్డు సరిహద్దు నిర్ణయం అనేది కేవలం ఆయా ప్రాంతాల జనాభా ప్రాతిపదికన, సమతుల్యత దెబ్బతినకుండా జరగాలి. కానీ, ప్రస్తుతం చేపట్టిన పునర్విభజన తెలంగాణ మున్సిపాలిటీల చట్టం 2019 లోని సెక్షన్ 6 స్ఫూర్తికి సంపూర్ణంగా విరుద్ధంగా ఉందంటూ పిటిషనర్లు కోర్టు దృష్టికి తీసుకెళ్లిన ఆధారాలు న్యాయస్థానాన్ని సంతృప్తిపరిచాయి. శాస్త్రీయ ప్రాతిపదికను పక్కనబెట్టి, కొన్ని ప్రాంతాలలో జనాభాను విపరీతంగా పెంచేసి, మరికొన్ని చోట్ల కుదించి వేయడం తీవ్రమైన అభ్యంతరాలకు దారితీసింది.ఈ పరిణామం వెనుక అధికార కాంగ్రెస్ పార్టీ రాజకీయ ప్రయోజనం వెతుక్కునే ప్రయత్నం చేసిందనే ఆరోపణలు ఇప్పుడు గట్టిగా బలపడుతున్నాయి. హైదరాబాద్ పరిధిలో సాంప్రదాయకంగా ప్రతిపక్షాలైన బిఆర్ ఎస్ , బీజేపీ , ఎంఐఎం బలంగా ఉన్న ఓటు బ్యాంకులను చెదరగొట్టేందుకే వార్డుల సరిహద్దులను తమకు అనుకూలంగా

## ఘనంగా కొత్తపల్లి లో కేటీఆర్ జన్మదిన వేడుకలు





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జూలై 24** : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండలం: చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) గారి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.బీఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు ఆదేశాల మేరకు గ్రామంలో కేక్ కట్ చేసి,మిఠాయిలు పంపిణీ చేస్తూ జన్మదిన వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షులు అంజయ్య గౌడ్,కొత్తపల్లి గ్రామ ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ నర్సింలు గౌడ్,పెంటల చెన్నయ్య,వార్డ్ మెంబర్ కురుమూర్తి,పెంటల చంద్రయ్య, నరసింహారెడ్డి,నంచర్ల హనుమంతు,గోటూరు హనుమంతు,పెంటల నర్సింలు,గాడిదరాల యాదగిరి,బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు,ప్రజా ప్రతినిధులు,గ్రామ పెద్దలు,యువకులు తదితరులు పాల్గొని కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## పుష్ప బ్రిడ్జిగా స్పెషల్ ఎట్రాక్షన్

**విశాఖపట్టణం :** సోషల్ మీడియా.. అదో నిరంతర ప్రవాహం. వింతల నుంచి విశేషాల వరకూ.. యుద్ధాల నుంచి సినిమాల వరకూ.. నిత్యం ఎన్నో పోస్టులు, వేలకొద్దీ వీడియోలు.. ఇక ఇందులో ప్రకృతి గురించి, ప్రకృతి అందాల గురించి ఎన్నో విశేషాలను షేర్ చేస్తుంటారు. అలా షేర్ చేసిన ఓ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది. చూడగానే వావ్ ఎక్కడిదీ స్పాట్ అని అనకుండా ఉండలేం.. దాని గురించి ఆరా తీసిన తర్వాత ఓసారైనా వెళ్లొద్దామని మనసు లాగడం ఖాయం. అలాంటిదే ఇప్పుడు చెప్పుకోబోయే బ్రిడ్జ్.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలంలోని మోతుగూడెంలో ఉంది ఈ వంతెన. మోతుగూడె ఫోర్‌బే డ్యామ్ బ్రిడ్జ్ అని పిలుస్తారు.లోయర్ సీలేరు హైడ్రో ఎలక్ట్రిక్ పవర్ ప్రాజెక్టులో భాగంగా మోతుగూడెం ఫోర్‌బే డ్యామ్ నిర్మించారు. చుట్టూ దట్టమైన అడవులు, కొండలు.. పచ్చదనం పరుచుకున్న వాతావరణం మధ్య ఉన్న ఈ డ్యామ్.. ప్రకృతి ప్రియులను, పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది. ఈ ప్రకృతి అందాలను చూసి సినిమా డైరెక్టర్లు కూడా ఇక్కడ షూటింగ్‌లు జరుపుతుంటారు. ఇక పుష్ప సినిమా షూటింగ్ తర్వాత.. మోతుగూడెం ఫోర్ బే డ్యామ్ బ్రిడ్జ్ కాస్తా..పుష్ప బ్రిడ్జ్‌గా పేరు తెచ్చుకుంది. పుష్ప సినిమాలోని కొన్ని సీన్లను ఇక్కడ చిత్రీకరించడంతో.. సినిమాతో పాటుగా ఈ ప్రాంతం కూడా బాగా పాపులర్ అయ్యింది. అప్పటి నుంచి ఇక్కడికి వచ్చే పర్యాటకుల సంఖ్య మరింత పెరిగింది.చుట్టూ లక్కవరం అటవీ ప్రాంతం, పచ్చని కొండల మధ్య సాగే మార్గం.. ఇక్కడ స్పెషల్ అట్రాక్షన్‌గా నిలుస్తున్నాయి. ఇక కరెంట్ ఉత్పత్తి తర్వాత డొంకరాయి డ్యామ్ నుంచి పవర్ కెనాల్ ద్వారా నీరు ఈ డ్యామ్‌లోకి చేరుతుంది. ఆ సమయంలో ఈ డ్యామ్ మరింత అందాన్ని సంతరించుకుంటుంది. ఇక ఈ ఫోర్ బే డ్యామ్‌కు కొద్ది దూరంలో పొల్లూరు వాటర్ ఫాల్స్ ఉన్నాయి. దీంతో ఈ రెండింటినీ కలిపి చూసేందుకు ఎక్కువమంది పర్యాటకులు వస్తుంటారు. అయితే నీటిని విడుదల చేసిన సమయంలో అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## 85 జూలై 24న జరగాల్సిన ఓయూ పరిధిలోని అన్ని పరీక్షలు వాయిదా

**హైదరాబాద్ :** ఉస్మానియా యూనివర్సిటీ (ఓయూ) కీలక నిర్ణయం తీసుకుంది. జూలై 24, శుక్రవారం నాడు జరగాల్సిన అన్ని పరీక్షలను వాయిదా వేస్తున్నట్లు ప్రకటించింది. విద్యార్థి సంఘాలు రాష్ట్రవ్యాప్త విద్యాసంస్థల బంద్‌కు పిలుపునివ్వడంతో వర్సిటీ అధికారులు ఈ మేరకు నిర్ణయం తీసుకున్నారు.నీట్ యూజీ 2026 పేపర్ లీకేజీ వ్యవహారం, కేంద్ర ప్రభుత్వ విద్యా విధానాలకు వ్యతిరేకంగా ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్, ఎన్ఎస్‌యూఐ, పీడీఎస్‌యూ వంటి వామపక్ష, కాంగ్రెస్ అనుబంధ విద్యార్థి సంఘాలు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో బంద్‌కు పిలుపునిచ్చాయి. ఢిల్లీలో 'ఛలో పార్లమెంటు మార్చ్' నిర్వహించిన విద్యార్థులపై పోలీసులు లాఠీచార్జ్ చేశారని ఆరోపిస్తూ, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.ఈ నేపథ్యంలో, బంద్ కారణంగా విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకూడదనే ఉద్దేశంతో అధికారులు ముందుస్తు జాగ్రత్త చర్యగా పరీక్షలను వాయిదా వేశారు. ఈ నిర్ణయం ఓయూ పరిధిలోని అన్ని అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సులకు వర్తిస్తుందని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో జేఎన్‌టీయూ-హైదరాబాద్ వంటి ఇతర విద్యాసంస్థలు కూడా ముందుజాగ్రత్త చర్యలు చేపట్టాయి.పరీక్షల వాయిదాతో విద్యార్థులకు తాత్కాలికంగా ఊరట లభించినప్పటికీ, అకడమిక్ క్యాలెండర్‌పై దీని ప్రభావం పడనుంది. వాయిదా పడిన పరీక్షల తదుపరి షెడ్యూల్‌ను త్వరలోనే ప్రకటిస్తామని వర్సిటీ అధికారులు వెల్లడించారు.

## పార్టీ మార్పు వార్తలపై మల్లారెడ్డి క్లారిటీ

**హైదరాబాద్ :** రాజకీయ వర్గాల్లో గత కొద్ది రోజులుగా తన పార్టీ మార్పుపై వస్తున్న ప్రచారానికి బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి మల్లారెడ్డి చెక్ పెట్టారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పుట్టినరోజు వేడుకల్లో అత్యంత ఉత్సాహంగా పాల్గొన్న ఆయన, తాను బీఆర్ఎస్‌ను వీడి వేరే పార్టీలోకి వెళ్తున్నానంటూ వస్తున్న వార్తలన్నీ కేవలం నిరాధారమైన ప్రచారమేనని స్పష్టం చేశారు.తాను పార్టీ మారుతున్నాననే రూమర్లను నిజమని నమ్మి ఒక అభిమాని తన సొంత రక్తంతో లేఖ రాయడం తనను ఎంతగానో కలచివేసిందని మల్లారెడ్డి తెలిపారు. త్వరలోనే ఆ అభిమానిని నేరుగా కలిసి మాట్లాడతానని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం కేటీఆర్‌కు పుట్టినరోజు శు భాకాంక్షలు తెలుపుతూ... కేటీఆర్ 125 ఏళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదించారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికి కేటీఆరే ముఖ్యమంత్రి కాబోతున్నారని, ఆయన్ను సీఎం పీఠంపై చూడటమే తన ప్రధాన లక్ష్యమని మల్లారెడ్డి వ్యాఖ్యానించారు.

## 20 ఏళ్లుగా అమెరికాలో ఉద్యోగం.. ఇంజినీర్‌పై తెలంగాణ ప్రభుత్వం విచారణ!

**హైదరాబాద్ :** తెలంగాణ రోడ్లు, భవనాల (ఆర్ అండ్ బి) శాఖలో పనిచేస్తున్న ఓ ఇంజనీర్, ప్రభుత్వ ముందస్తు అనుమతి లేకుండా దాదాపు రెండు దశాబ్దాలుగా అమెరికాలో ఉద్యోగం చేస్తున్నట్లు వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రభుత్వం, సదరు ఇంజనీర్‌పై క్రమశిక్షణా చర్యలకు ఉపక్రమించింది. శాఖాపరమైన రికార్డుల్లో ఇప్పటికీ ఉద్యోగిగా కొనసాగుతున్న ఆయనపై సమగ్ర విచారణకు ఆదేశాలు జారీ చేసింది.ఆర్ అండ్ బి శాఖలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా ఉన్న సీహెచ్ రవి, 2006లో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తిస్తున్న సమయంలో తొలిసారిగా అమెరికా వెళ్లారు. అనంతరం 2011లో స్వల్ప కాలం పాటు తిరిగి వచ్చి, 2012లో మళ్లీ అమెరికాకు వెళ్లారు. అప్పటి నుంచి ఆయన విధులకు హాజరుకావడం లేదు. గత కొన్ని ఏళ్లుగా ఆయన వేతనం తీసుకోనప్పటికీ, ఆర్ అండ్ బి శాఖ అధికారిక రికార్డుల్లో ఆయన పేరు ఇప్పటికీ ఉద్యోగిగా కొనసాగుతుండటం గమనార్హం.